Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 106 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 22-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## బంగారం రేటుకు రెక్కలు.. 10 గ్రాములు రూ.లక్ష



**హైదరాబాద్:** బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరం అవుతోంది. రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ. 2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది.

## ఎపి, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ



న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో మరోసారి జడ్జీల బదిలీ జరిగింది. అంధ్రప్రదేశ్, తెలంగాణలో హైకోర్టుల న్యాయమూర్తులను సుప్రీంకోర్టు బదిలీ చేసింది. కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.శ్రీసుధ.. కర్ణాటక హైకోర్టుకు, జస్టిస్ కె.సురేందర్.. మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు.

## జనాభా పెరుగుదలలో ఢిల్లీని దాటేసిన

# హైదరాబాద్..



**హైదరాబాద్ :** మహా నగరంలో జనాభా నానాటికీ పెరిగిపో తుంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీని కూడా అధిగమించి ముందంజలో కొనసాగుతుంది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్స్ట్రాక్ట్ -2024 ప్రకారం నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జన సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ విషయంలో దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ అధిగమించినట్లు గణాంకాలు తెల్పుతున్నాయి. ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మంది జనాభా నివసిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే హైదరాబాద్లో జనాభా గణనీయంగా పెరుగుతున్నట్లు తెలుస్తుంది. ప్రపంచంలోనే అత్యంత జనసాంద్రత కలిగిన నగరం ఫిలిప్పీన్స్లోని మనీలా. మనీలాలో ఒక చదరపు కిలోమీటరుకి 43,079 మంది ప్రజలు నివసిస్తున్నారు. భారత్లో మాత్రం అధిక జనసాంద్రతలో ముందున్న నగరం ముంబై. ముంబై నగరం చదరపు కిలోమీటరుకు 28,508 మంది జనసాంద్రతతో అగ్రస్థానంలో ఉంది.

వేగవంతమైన పట్టణీకరణ రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిది. ఇదే ప్రముఖ నగరాల్లో జనాభా విపరీతంగా పెరడానికి ప్రధాన కారణం. హైదరాబాద్ నగరం నానాటికీ వృద్ధి పథంలో పరుగులు తీస్తున్నప్పటికీ పెరుగుతున్న జనాభా.. మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, గృహనిర్మాణంపై పరిమితికి మించి ఒత్తిడిని కలిగిస్తుందని పట్టణ ప్రణాళికదారులు అంటున్నారు. హైదరాబాద్ నగరానికి ఎక్కువ మంది ఉపాధి నిమిత్తం తరలివస్తుండటం, వనరుల డిమాండ్ ఈ రెండూ మునుముందు రోజుల్లో పెను సవాళ్లను తీసుకురానుంది. హైదరాబాద్లో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగం, దాని సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత కారణంగా పలువురు నిపుణులు, విద్యార్థులు, వ్యవస్థాపకులను అమితంగా ఆకర్షిస్తుందని నిపుణులు అంటున్నారు. హైదరాబాద్ జనాభా సాంద్రత పెరుగుతున్నప్పటికీ, తెలంగాణ మొత్తం మార్పును ఎదుర్కొంటోంది. అయితే 2011 - 2031 మధ్య జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా 0.23 శాతం పాయింట్లు తగ్గుతుందని అంచనా. 2031 నాటికి తెలంగాణలో జనాభా తగ్గుదల గణనీయంగా తలెత్తే అవకాశం ఉంది. 39 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న యువ జనాభా తగ్గిపోతుంది. 40 ఏళ్లు ముఖ్యంగా 80 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో మాత్రం గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. ఇది రాబోయే దశాబ్దాలలో రాష్ట్రం ఎదుర్కొనే యువ జనాభాకు

మిగతా 2లో

- ఆ ముప్పు తప్పదిక! కారణం ఇదే..
- హైదరాబాద్ మహా నగరంలో జనాభా నానాటికీ పెరిగిపోతుంది
- జనాభా పెరుగుదలలో హైదరాబాద్ నగరం దేశ రాజధాని ఢిల్లీని ఎప్పుడో దాటేసింది. ఢిల్లీ చదరపు కిలోమీటరుకు 11,313 మంది జనాభా నివసిస్తుంటే...
- హైదరాబాద్లో మాత్రం చదరపు కిలోమీటరుకు 18,161 మంది నివసిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే హైదరాబాద్లో జనాభా గణనీయంగా పెరుగుతున్నట్లు తెలుస్తుంది..



## వచ్చే వెయ్యి సంవత్సరాల భవితను తీర్చిదిద్దనున్న మా విధానాలు

### తమ ప్రభుత్వం వాటిని రూపొందిస్తోంది

### సివిల్ సర్వీసెస్ దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : తన ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలు వచ్చే వెయ్యి సంవత్సరాల భవిష్యత్తును తీర్చిదిద్దబోతున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉద్ఘాటించారు. సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, భారత సంపూర్ణ అభివృద్ధి అంటే ఏ గ్రామమూ, ఏ కుటుంబమూ, ఏ పౌరుడూ వెనుకబడి ఉండకపోవడం అని చెప్పారు. 'మేము ఇప్పుడు రూపొందిస్తున్న విధానాలు, మేము తీసుకుంటున్న నిర్ణయాలు వచ్చే వెయ్యి సంవత్సరాల భవిష్యత్తును తీర్చిదిద్దబోతున్నాయి' అని ఆయన సూచించారు. భారత ఆకాంక్షపూరిత సమాజం యువజనులు, రైతులు, మహిళలు దాని కలలు ఎన్నడూ కనని వినని రీతిలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నాయని మోడీ చెప్పారు. 'ఆ అసాధారణ ఆకాంక్షల సాఫల్యానికి అసాధారణ వేగం ఆవశ్యకం' అని ఆయన తెలిపారు. పథకాలు ఎంత ప్రగాఢంగా ప్రజలను చేరుకుంటున్నాయో, అట్టడుగున వాటి అసలు ప్రభావం ప్రభుత్వంలో నాణ్యతను నిర్ధారిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల్లో భారత్ ఎంతగానో పరివర్తనం చెందిందని ఆయన చెప్పారు. 'పాలన, పారదర్శకత, ఆవిష్కరణల్లో భారత్ కొత్త కొలబద్దలు నెలకొల్పుతోంది' అని ఆయన

మిగతా 2లో

## ప్రజల వద్దకే మండల కేంద్రంలో ఆధార్ అందించాలనే దృఢ సంకల్పంతో ముందుకు వస్తున్న

# ఫినో పేమెంట్స్ బ్యాంక్ యాజమాన్యం

- ప్రజల యొక్క ఆధార్ లో సమస్యలు తీర్చడం పరిష్కరించడమే మా ధ్యేయం

-ఫినో పేమెంట్స్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ రవీందర్









**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా లో ప్రతి ఒక్కరూ ఆధార్ ఇబ్బందులతో పట్టణాలలో కాదు నియోజకవర్గంలో కాదు జిల్లాలో కాదు తమ మండలాలలో తమ సమస్యలు ఆధార్ సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో పోరాటాలు చేస్తూ ఉన్నటువంటి ఫినో పేమెంట్స్ బ్యాంకు ను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. దీనిలో భాగంగా సంగారెడ్డి రీజినల్ మేనేజర్ రవీందర్ మరియు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఆదరి ఇంచార్జ్ బి తిరుపతి గారు కూడా చాలా కృషి చేస్తున్నారు. ఆధార్ కోసం ఆధార్ లో తప్పులు తడకలు ఇబ్బందులు ఉన్నటువంటి ప్రజలు మళ్లీ ఆధార్లో సరిచేసుకోవడం కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని వారి కోసమే ప్రత్యేకంగా వారి దగ్గరికి ఆధార్ కేంద్రం వెళ్లడం మే తమ ఉద్దేశంగా సంగారెడ్డి రీజినల్ మేనేజర్ రవీందర్ మరియు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఆదరి ఇంచార్జ్ తిరుపతి గారు ఇది ముందే వేసవికాలం ఎవరు కూడా ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ఫినో పేమెంట్స్ బ్యాంకు ఏఏ మండలంలో ఉందో ఆయా మండలాల్లో మళ్లీ ఆధార్ సంస్థతో కొట్లాడి మండలాల్లో కూడా ప్రజల చెంతకే చేరాలనే ఉద్దేశంతో ఫినో పేమెంట్స్ బ్యాంక్ ఎక్కడ ఉంటుందో అక్కడ ఆధార్ క్యాంపులు ఉండాలనే ఉద్దేశంతో ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. వీరి ప్రయత్నాలుఫలించాలని మా సత్యమేవ జయతే పత్రిక ద్వారా మేము కోరుతున్నాము ఇలాంటి ఎంప్లాయిస్ ఉండడం వీరు ధర్మం కోసం సత్యం కోసం నీతి నిజాయితీ కోసం పోరాడుతుండడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురిచేస్తున్న విషయం. ఇలాంటి వారు ఇంకా మన తెలంగాణలో మన సమాజంలో ఉన్నారంటే అది మనకు దేవుడిచ్చిన వరం. ఇలాంటి రీజినల్ మేనేజర్ల కు మరియు ఆధార్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఇన్చార్జి తిరుపతి గారికి కూడా ఫినో పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లు అందరూ రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు తెలుపుతున్నారు.

# జనాభా పెరుగుదలలో ఢిల్లీని దాటేసిన హైదరాబాద్..

తగ్గుదలకు సంకేతంగా నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.5 కోట్లు. ఇది 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక ప్రాంతాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జన సాంద్రత ఉంది. హైదరాబాద్ జనసాంద్రతతో నిండి ఉన్నప్పటికీ రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల జనసాంద్రత పరంగా ఎంతో వెనుకబడి ఉన్నాయి. చదరపు కిలోమీటర్‌కు సుమారు 300 మంది సాంద్రత కలిగిన 10 రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉంది. జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉన్న బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చాలా వెనుక బడి ఉంది. 2031 నాటికి రాష్ట్ర జనాభా 3.92 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఇది జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా స్వల్ప తగ్గుదలను సూచిస్తుంది. ముఖ్యంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న జనాభాలో అత్యంత తగ్గుదల ఉంటుంది. 2021 – 2031 మధ్య 25 శాతం తగ్గుదల ఉంటుందని అంచనా. అదే సమయంలో 60 ఏళ్లు పైబడిన వారి జనాభా 60 శాతానికిపైగా పెరుగుతుందని అంచనా.

జనాభా డైనమిక్స్‌లో ఈ మార్పులు ముఖ్యంగా నిధులు, గ్రాంట్ల విషయానికి వస్తే గణనీయమైన ఆర్థిక, రాజకీయ పరిణామాలకు దారి తీస్తుంది. యువ జనాభా తగ్గుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు యువత అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించే వివిధ వనరులను కోల్పోయే అవకాశం ఉందని రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన కుల సర్వేలో రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా నమోదైంది. దాదాపు 16 లక్షల మంది ఈ సర్వేలో పాల్గొనలేదు. తెలంగాణ జనాభా వస్తున్న ఆ మార్పులు యువత, వృద్ధుల జనాభా అవసరాలను తీర్చడంతో పాటు, వృద్ధి, స్థిరత్వాన్ని సమతుల్యం చేసే సవాళ్లను మునుముందు ఎదుర్కొంటుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఇసి రాజీ పడిందన్నది సుస్పష్టం

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ (ఇసి) పూర్తిగా 'రాజీ పడింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ యుఎస్‌లో ఒక కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు. ఆయన ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్‌లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్ట్యా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీవల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులుగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ ఈ నెల 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. రాహుల్ అక్కడ ప్రసంగించి, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులతో ముఖాముఖి సాగిస్తారు.

# సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం



భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి–2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగామంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి– లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ,దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని ,వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు.శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధరణిలో అనేక సమస్యలు ఉండేవని సాగు కాలాన్ని తీసివేశారని, అలాగే కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని, వీటన్నిటిని పరిష్కరించేందుకు భూ భారతి తీసుకు వచ్చిందని, డీ ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని, నల్గొండ జిల్లాలో సర్వేయర్లు తక్కువగా ఉన్నందున మండలానికి ఒక సర్వేయర్ ను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారి భూమి రికార్డులను అప్డేట్ చేసె అవకాశం భూ భారతి లో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు.చందం పేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఇస్రో స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ విజయవంతం



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ( ఇస్రో) తాజాగా రెండో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. "పిఎస్ఎల్‌విసి60/స్పేస్‌డెక్స్ మిషన్‌లో భాగంగా రెండు ఉపగ్రహాల రెండో డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా సోమవారం పూర్తయిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నానని కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ' ఎక్స్ 'లో పేర్కొన్నారు. ' గత ఏడాది డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి సి60/ స్పేడెక్స్ మిషన్‌ను ప్రయోగించాం. ఆ తర్వాత తొలిసారిగా శాటిలైట్లను ఈ ఏడాది జనవరి 16న విజయవంతంగా అనుసంధానించాం. అదే విధంగా మార్చి 13న వాటిని అన్‌డాకింగ్ చేశాం. రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు చేసేందుకు సిద్ధమవుతున్నాం" అని కేంద్రమంత్రి వెల్లడించారు. స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా స్పేస్ డీడాకింగ్‌ను మార్చి 13న ఉదయం 9.20 గంటల సమయంలో విజయవంతంగా పూర్తి చేసినట్టు ఇస్రో వెల్లడించిన విషయం తెలిసిందే.అంతరిక్ష నౌకలు సొంతంగా డాక్ అయ్యేలా చేయడంలో ఇదో ముఖ్యమైన అడుగు. భూ ఉపరితలం నుంచి నావిగేషన్‌పై ఆధారపడకుండా .. చంద్రయాన్ 4 లాంటి భవిష్యత్ ప్రయోగాలకు ఇది ఎంతో కీలకం. మానవ సహిత అంతరిక్షయాత్రలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఇస్రోకు ఈ సాంకేతికత ఎంతో అవసరం. అంతరిక్ష ప్రయోగాల్లో భాగంగా ఉపగ్రహాలను నింగిలోనే అనుసంధానించే మిషన్‌ను ఇస్రో చేపట్టింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్ 30న ఛేజర్, టార్గెట్ జంట ఉపగ్రహాలను కక్ష లోకి పంపించింది. పలు ప్రయత్నాల అనంతరం చివరకు జనవరి 16న ఉదయం 6.20 గంటల ప్రాంతంలో డాకింగ్ ప్రక్రియ (స్పేడెక్స్) విజయవంతంగా చేపట్టింది. దీంతో ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది.

## వచ్చే వెయ్యి సంవత్సరాల భవితను తీర్చిదిద్దనున్న మా విధానాలు

తెలిపారు. సాంకేతికత శకంలో పాలన వ్యవస్థల నిర్వహణ గురించి కాదని, అవకాశాల పెంపుదల గురించి అని మోడీ పేర్కొన్నారు. 2023లో భారత్ ఆతిథ్యం వహించిన జి20 శిఖరాగ్ర సదస్సు గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, 'జన్‌భాగీదారీ' (ప్రజా భాగస్వామ్యం) దృక్పథం ఆ సదస్సును ప్రజా ఉద్యమంగా మార్చిందని, ప్రపంచం గుర్తించిందని తెలిపారు. 'భారత్ పాల్గొంటుండడమే కాకుండా సారథ్యం వహిస్తోంది' అని ఆయన చెప్పారు. నిరుపేదల సమస్యల పట్ల సున్నితంగా వ్యవహరించాలని, వారి మాటలు ఆలకించాలని, వారి మనోభావాలను మన్నించాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ప్రభుత్వ అధికారులను మోడీ కోరారు.

## కెటిఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీసుస్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. మూసీ ప్రాజెక్టు పేరుతో రూ.25 వేల కోట్ల నిధులను కాంగ్రెస్ పార్టీ తరలించిందంటూ కెటిఆర్ చేసిన ఆరోపణలు తమ పార్టీ ప్రతిష్టను దెబ్బతీశారంటూ ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. దీంతో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు పోలీసుస్టేషన్‌లో గత ఏడాది సెప్టెంబర్ 30న కేసు నమోదైంది. ఈ క్రమంలో కేసును కొట్టివేయాలని కోరుతూ కెటిఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు తాజాగా ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. కెటిఆర్‌పై మహదేవ్‌పూర్ పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది న్యాయస్థానం. మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేశారనే కారణంతో కెటిఆర్ సహా మరికొంతమందిపై మహదేవ్‌పూర్ పోలీస్టేషన్‌లో కేసు నమోదైంది. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

అయితే, ఈ కేసును సవాల్ చేస్తూ కెటిఆర్ హైకోర్టును ఆశ్రయించారు. గత కొంతకాలంగా ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరుగుతోంది. సోమవారం కూడా కోర్టులో విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని కెటిఆర్ తరపు న్యాయవాది టివి రమణారావు వాదించారు. రాజకీయ కక్షతనే కేసు నమోదు చేశారని న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ డ్రోన్ ఎగురవేయడం డ్యామ్ భద్రతకే ప్రమాదమన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం కెటిఆర్‌పై మహదేవ్‌పూర్ పోలీసులు నమోదు చేసిన కేసులను కొట్టేసింది. ఈ మేరకు తీర్పు ఇస్తూ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోయిందంటూ, బిఆర్ఎస్ అవినీతికి ఇదే నిదర్శనం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తమ పార్టీ నేతలతో కలిసి జూన్‌లో భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. ఆ టైమ్ లో బిఆర్ఎస్ కార్యకర్తలు కొందరు డ్రోన్ ఎగురవేసి మేడిగడ్డ బ్యారేజీ వీడియోలు తీశారు. ఆ వీడియోలను యూట్యూబ్, ఫేస్ బుక్, ఎక్స్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌లో అప్ లోడ్ చేశారు. దాంతో అవి కాస్తా వైరల్ అయ్యాయి.ఈ వీడియోలను పోస్ట్ చూస్తే మేడిగడ్డ బ్యారేజీకి ఏం కాలేదని, పెద్ద ఎత్తున వరద వచ్చినా తట్టుకున్నదని, ప్రభుత్వం కావాలనే మేడిగడ్డపై రాజకీయం చేస్తుందని ప్రచారం చేశారు. అయితే, డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణకు బిఆర్ఎస్ ముందస్తు అనుమతి తీసుకోలేదంటూ ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కెటిఆర్, బాల్క సుమన్, గండ్ర వెంకటరమణా రెడ్డి సహా పలువురిపై మహదేవ్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కేవలం రాజీయ కక్షతనే తనపై కేసు నమోదు చేశారని, తక్షణమే ఆ కేసును కొట్టివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో పలు దఫాలుగా వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. సోమవారం నాడు కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

## ఆ రెండు సెక్యూలర్ పార్టీలు ఎలా అవుతాయి: కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటీచేయకుండా మజ్లిస్‌కు అండగా ఉంటున్నాయని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎన్నికైన కార్పొరేటర్లను ఓటువేయకుండా బిఆర్ఎస్ బెదిరిస్తోందని దుయ్యబట్టారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది ఓటేసి గెలిపించిన ప్రజలను అవమానించడమేనని చురకలంటించారు. ఎంఐఎం కోసం ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటేయలేదని ధ్వజమెత్తారు. మతోన్మాద మజ్లిస్‌కు మద్దతు ఇస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యూలర్ పార్టీలు ఎలా అవుతాయని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ ఎంఎల్ సి ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మజ్లిస్ తో కాంగ్రెస్ కుమ్మక్కైందని, బిఆర్ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ పార్టీల నిజ స్వరూపం బయటపెట్టాలనే బిజెపి పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లపై మాజీ సిఎం కెసిఆర్ కు నమ్మకం లేకపోవడంతోనే ఓటింగ్ కు వెళ్లొద్దని చెబుతున్నారని మండిపడ్డారు.

## అమెరికాతో డీల్స్ కుదుర్చుకునే దేశాలకు చైనా హెచ్చరిక

### చైనాకు నష్టం కలిగించేలా చేస్తే ఊరుకోబోమన్న చైనా అధ్యక్షుడు

### అలాంటి ఒప్పందాలు జరిగితే ప్రతీకార చర్యలు తప్పవన్న జిన్‌పింగ్

### యుఎస్‌బీ చైనా మధ్య ముదురుతున్న వాణిజ్య పోరు



బీజింగ్ : ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింతగా ముదురుతోంది. రెండు దేశాలు పోటాపోటీగా ఒకదానిపై మరొకటి టారిఫ్‌లు విధించుకున్నాయి. ఈ నేపథ్యంలో తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవద్దని చైనా ఇతర దేశాలను హెచ్చరించింది. తమ హెచ్చరికలను పెడచెవిని పెట్టి ఒప్పందాలు కుదుర్చుకోవాలని చూస్తే ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా స్పష్టం చేసింది. అమెరికాతో సుంకాలను తగ్గించుకోవడం లేదా మినహాయింపుల కోసం చర్చలు జరుపుతున్న దేశాలు చైనాతో వాణిజ్యాన్ని తగ్గించుకునేలా అమెరికా (ట్రంప్ ప్రభుత్వం) ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధం అవుతోందన్న వార్తల నేపథ్యంలో చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. 'చైనా ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఏ దేశం ఒప్పందం చేసుకున్నా దానిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం. అటువంటి పరిస్థితి తలెత్తితే దానిని ఎప్పటికీ అంగీకరించబోమని, కచ్చితంగా ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. 'స్వప్రయోజనాల కోసం ఇతరుల ప్రయోజనాలను దెబ్బ తీయడం పులి చర్మాన్ని కోరుకోవడమే. అది చివరికి విఫలం అవుతుంది. ఇతరులకు హాని చేస్తుంది' అని చైనా తన ప్రకటనలో పేర్కొన్నది. అమెరికా ఏకపక్షంగా, రక్షణాత్మక విధానాలతో వ్యవహరిస్తోందని, సుంకాలను దుర్వినియోగం చేస్తోందని చైనా ఆరోపించింది. తమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునే సామర్థ్యం తమకు ఉందని, అమెరికా చర్యలకు వ్యతిరేకంగా అన్ని దేశాలతో కలసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలియజేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాతో వాణిజ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఒక మంచి ఒప్పందం కుదురుతుందని ఇటీవల ఆశాభావం వ్యక్తంచేశారు. అయితే, ఈ చర్చల విషయాన్ని చైనా ధ్రువీకరించలేదు, తాము వాణిజ్య యుద్ధాన్ని కడ వరకు కొనసాగిస్తామని చెబుతూనే చర్చలకు సిద్ధమని సంకేతాలు ఇచ్చింది. రెండు దేశాల మధ్య నెలకొన్న ఈ వాణిజ్య వివాదం ప్రపంచ ఆర్థిక మాంద్యానికి దారి తీయవచ్చునని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

సత్యమేవ జయతే



## ప్రజావాణికి 140 ఫిర్యాదులు.....



**సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా .** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కి 140 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు ఇందులో భూ సమస్యలు భూ సర్వే గ్రామపంచాయతీ ఉపాధి వివిధ ఫిర్యాదులు వచ్చాయి వచ్చిన ఫిర్యాదులు పెండింగ్ ఉంచకుండా పూర్తి చేయాలని అధికారులను కోరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ సుధీర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## విద్యార్థులు ధైర్యంగా ఉండాలి అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కె. బ్రహ్మం



సత్యమేవ జయతే :మెదక్/అల్లాదుర్గం: విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చిన, ఫెయిల్ అయిన ధైర్యంగా ముందుకు సాగాలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో గెలుపు, ఓటమి సహజమని మనం ధైర్యంతో ఉండడం అలవర్చుకోవాలని, జ్ఞానాన్ని ఓర్పును .. పెంచుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. పదవ తరగతి ఇంటర్ ఫెయిల్ అయిన వాళ్ళ ఎంతోమంది దృఢ సంకల్పంతో చదువులో రాణించి ఐఏఎస్, ఐపీఎస్ తో పాటు ఉన్నత ఉద్యోగాలు సాధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. పడి లేచిన కెరటాన్ని ఆదర్శంగా తీసుకుని మళ్లీ ప్రయత్నించడం నేర్చుకోవాలని కోరారు. విద్యార్థులు బాధపడకుండా పనికిరాని ఆలోచనలు చేయకుండా ధైర్యంగా ఉండాలని, ఇంకా బాగా చదివి మళ్లీ పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆయన కోరారు.

## ప్రతీ మత్స్య సోసైటికి 10 లక్షల రూ! ఇవ్వాలని, ఉచిత చెప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలని,50 ఎండ్లు నిండిన మత్స్యకారులకు వృద్ధాప్య పించన్లు ఇవ్వాలని,మే 15న చలో ఇంద్రపార్క్....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పిలుపు. తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ( వికారాబాద్ జిల్లా ముఖ్యుల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాని బాసయ్య గారి అధ్యక్షతన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా హాజరై ముందుగా మే 15న జరిగే మత్స్యకారుల మహా ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం అయిన మాట్లాడుతూ జిల్లాలో 151 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి 5300 మంది సభ్యులు ఉన్నారు. కానీ వాటి బాగోగులు చూడాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని మత్స్యకారుల చెరువులు,కుంటల కబ్జాలు,కలుష్యం,డ్రైనేజీ నీరు చేరువుల్లోకి రాకుండా చేయాలని,కరువులో చెరువులు,కుంటల లీజులు,రద్దు చేయాలని,ఉచిత చేప పిల్లల బదులుగా సోసైటిల బ్యాంకులో నగదు జమచేయాలని,50 ఎండ్లు నిండిన మత్స్యకారులకు పించన్లు ఇవ్వాలని,నిసీడీసీ, స్కీమ్ కొనసాగించి 90శాతం సబ్సిడితో రుణాలు ఇవ్వాలని,వికారాబాద్ జిల్లా కేంద్రంలో 1కోటి రూ,,నూతన టెక్నాలజీతో చేపల మార్కెట్ నిర్మించాలని,చనిపోయిన చేపలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని,తదితర సమస్యలు పరిష్కరించాలని మత్స్య శాఖ జిల్లా అభివృద్ధి అధికారి వెంకటయ్య గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాని బాసయ్య,జిల్లా నాయకులు పూలగాజుల జంగయ్య,ఆర్.అనంతి,, చెక్కల సాయిబ్రామ్, ఎం.మల్లేష్, కొట్ పల్లి సొసైటీ కార్యదర్శి, సత్యనారాయణఎ రమేష్, బి.గోవింద్,ఎన్ రాములు,ఆర్ నర్సింహులు, అంబా దాస్,తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కంటే అత్యంత ఉత్తమ మైన పోర్టల్ భూ భారతి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.





సత్యమేవ జయతే మెదక్ జిల్లా: పాపన్నపేట మండలం మల్లంపేట గ్రామంలో సోమవారం రైతు వేదికలో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్, సతీష్ సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ముందుగా భూభారతి చట్టం లోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శన నిర్వహించారు.

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. భూ భారతి.. చారిత్రాత్మక చట్టం అని నూతన భూ భారతి చట్టంతో భూమికి భూధార్ కార్డు జారీచేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.భూ సమస్య లను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని. ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు.అవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ భూ భారతి చట్టంతో న్యాయం.






## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**సత్యమేవ జయతే,టేక్మాల్**భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

సోమవారం, జిల్లాలోని టేక్మాల్ మండలాల్లోని రైతు వేదికల్లో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డిఓ రమాదేవి,తాసిల్దార్ తులసీరామ్, ఎంపీడీవో విటల్, వ్యవసాయ అధికారి రాంప్రసాద్, సంబంధిత, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూ భారతి చట్టం కింద ఎటువంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయని తెలిపారు.

భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు.

సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని, అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ 4 (4) ప్రకారం ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి,తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చుని,భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు.ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. అంతకుముందు సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వారు వివరించారు.

ఈ అవగాహన సదస్సులో కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఎంపీడీవో విట్టల్, డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ ,ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఏపీఓ పౌలు, ఎంపీఓ రియాజ్ దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి సంగమేశ్వర్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాన్ కిషన్, విట్టల్ గౌడ్, మల్లారెడ్డి, పాపయ్య, షేక్ మజర్, కిషోర్, లక్ష్మణ్, సంగమేశ్వర్ గౌడ్, మహేష్ రెడ్డి, రాజు గౌడ్, అంజయ్య, రాజశేఖర్, సర్దార్, చందర్, రాజేష్, సాయి శేషు, రవీందర్, నాగరాజు, ఎల్లయ్య, మాణ్యేయ్య, హనుమంత్ ,రైతులు, రైతు సంఘాల, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ విలువలు కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల. రఘుపతి రెడ్డి.

సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా..సోమవారం వికారాబాద్ నియోజకవర్గం లోని కోట్ పల్లి మండల కేంద్రంలొ తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ అనే కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ కోట్ పల్లి మండల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి, వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ చామల. రఘుపతి రెడ్డి ఈ సందర్భంగా త్వరలో మండలం లోని అన్నీ గ్రామాల పరిధిలో పర్యటించి రాజ్యాంగం పై ప్రజలకు పూర్తి అవగాహనా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత్మకంగా చెపట్టిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలనీ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశించరని నాయకులకు తెలిపారు ఈ సందర్భంగా నాయకులు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమన్ని త్వరలో పెద్ద ఎత్తున చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలొ కోట్ పల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పరిహారం అడిగితే రైతుపై దాడి చేసి బావిలో పడేసిన డీబీఎల్

సత్యమేవ జయతే – కరీంనగర్

కరీంనగర్ : తను కోల్పోతున్న వ్యవసాయ బావికి పరిహారం ఇవ్వకుండా బావిని పూడ్చవద్దన్నందుకు డీబీఎల్ కంపెనీకి చెందిన సిబ్బంది రైతుపై దౌర్జన్యానికి దిగారు. పనులకు అడ్డుపడుతున్నాడని రైతును నానా బూతులు తిప్పి దాడి చేసి వ్యవసాయ బావిలోకి తోసి వేశారు. బాధిత రైతు శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాసు మచ్చయ్య కథనం ప్రకారం.. గ్రామ శివారులోని 17వ సర్వే నెంబర్లో తమకు వ్యవసాయ బావి ఉంది. జీవనాధారమైన వ్యవసాయ బావి ఎన్ హెచ్ఎఐ జాతీయ రహదారి 563 రోడ్డు విస్తరణలో భాగంగా కోల్పోతున్నాడు.

అందరికీ పరిహారం అందినా తనకు మాత్రం ప్రభుత్వం పరిహారం అందించలేదు. కాగా ఇటీవల రోడ్డు విస్తరణ పనులకు కాంట్రాక్టు దక్కించుకున్న డీబీఎల్ సంస్థ విస్తరణ పనులలో భాగంగా మచ్చయ్య బావిని కొంతవరకు పూడ్చివేశారు. అయితే తమ



కోల్పోతున్న వ్యవసాయ బావికి ప్రభుత్వం పరిహారం చెల్లించకుండా తన బావిని పూడ్చవద్దని మచ్చయ్య అడ్డుకుంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం డీబీఎల్ సిబ్బంది జేసీబీ తో బావిని పూడ్చివేయుటకు రాగా మచ్చయ్య పనులకు అడ్డుపడ్డాడు. అయితే డీబీఎల్ సంస్థ సైట్ ఇంజనీర్ నిరంజన్ అడ్డుగా నిలిచిన మచ్చయ్యను బూతులు తిడుతూ దాడి చేసి పక్కనే ఉన్న బావిలోకి నెట్టివేయగా బావిలో కొట్టి పడేసిన చెట్ల పొదలపై పడ్డాడు.

ఈ క్రమంలో అక్కడకు చేరుకున్న మచ్చయ్య కొడుకు వెంటనే తండ్రిని తాడు సహాయంతో బయటకు లాగాడు. అనంతరం స్పృహ తప్పిన మచ్చయ్యను చికిత్స నిమిత్తం హుజురాబాద్ దవఖానకు తరలించారు. కాగా సాయంత్రం కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. సంఘటన స్థలానికి పోలీసు సిబ్బంది వెళ్లి విచారించారు. కాగా మచ్చయ్యకు సర్వే నెంబర్ మిస్ మ్యాచ్ వల్ల ఆర్డీవో కార్యాలయ అధికారులు పరిహారం నిలిపివేశారని, సదరు రైతు తమ పనులకు అడ్డుపడుతూ, బూతులు తిడుతూ తనపై దాడికి యత్నించినట్లు సైటింగ్ ఇంజనీర్ కౌంటర్ పిటిషన్ ఇచ్చినట్లు ఎస్ హెచ్ ఓ సుధాకర్ వెల్లడించారు.

# రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి ఫలితమే.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

సత్యమేవ జయతే, టేక్మాల్ మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి కారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో సోమవారం ఎల్లుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కలియతిరిగి వైద్య సేవలు ,వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.

వైద్య పరంగా విద్యాపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సలహాలు సూచనలు మార్గదర్శికంగా పనిచేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతం పరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో అల్లాదుర్గ్ రేగోడ్, టేక్మాల్ చాలా వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని ఇంతకుముందు వైద్య సేవలు పొందడానికి సుదూర ప్రాంతాలకు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి జిల్లా కలెక్టర్ అన్నారు.

సబ్ సెంటర్ ను అప్ గ్రేడ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తుందని రాబోవు రోజుల్లో 24 గంటలు పనిచేసే ఆరోగ్య కేంద్రం వస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటైన మొదటి రోజే పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించడం మౌలిక వసతులు కల్పించడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సేవలను కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆరోగ్య కేంద్రాన్ని సక్సెస్ గా రన్ చేయడానికి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, మెడికల్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని రాష్ట్రం మొత్తంలో మన జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, గణనీయమైన వైద్య సేవలు, వైద్య సిబ్బంది సమయపాలనలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. మొత్తం రాష్ట్రంలోనే సంచలన సృష్టించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపుదిద్దుకోవడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కృషి ఎంతో ఉన్నదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య





కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, వైద్యాధికారులు సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ ద్వారా తెలియపరిచేలా చర్యలు తీసుకున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో సమూలమైన మార్పులు మన జిల్లా నుంచి ప్రారంభం కావడం దీనికి ప్రత్యేకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగాన్ని మార్గదర్శికంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర సూచనలు సలహాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు సృజన, అనిలా, హరి ప్రసాద్, వైద్యాధికారిని హర్షిత,సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారు : సీపీఐ నారాయణ

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ విమర్శించారు. హైదరాబాద్ శంషాబాద్ పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో బహిరంగ సభ స్థానిక ఎంఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించారు.

సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ప్రధాని నరేంద్రమోదీ ఉన్నారని నారాయణ విమర్శించారు. అందులో భాగంగానే అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను రద్దు చేశారని వివరించారు. కార్మికుల హక్కులను కాలరాయడంతో కార్మికులు యాజమాన్యాలు చెప్పిన విధంగా ఉండాలనే చట్టాలు తీసుకువచ్చారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అన్ని వర్గాలకు న్యాయం చేయకుండా కేవలం బీజేపీ నాయకులు పెట్టుబడిదారులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవడం కోసం కృషి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకోవడం కోసం సీపీఐ కృషి చేస్తూ అనేక పోరాటాలు చేస్తుందని వివరించారు.



దేశంలో ఇతర మతాలను కించపరిచే విధంగా వారి హక్కులను లేకుండా చేస్తున్న బీజేపీకి ప్రజలు తగ్గిన బుద్ధిచెప్పాలని నారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సైతం తెలంగాణను అభివృద్ధి చేయకుండా పట్టుబడుల పేరుతో విదేశాలలో జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. అనేక వనరులు ఉన్న తెలంగాణలో అభివృద్ధి చేయలేని రేవంత్‌రెడ్డి విదేశాలలో పర్యటించి తెలంగాణ ప్రజల సోమ్ముతో సోకులు చేస్తున్నారని విమర్శించారు. పేదలకు న్యాయం జరిగే విధంగా అభివృద్ధి పనులు చేయాలని సలహా ఇచ్చారు.

# ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతే నూతన నియమకాలు చేపట్టాలి

సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతే నూతన నియమకాలు చేపట్టాలని తెలంగాణ విశ్వవిద్యాలయ దక్షిణ ప్రాంగణ కాంట్రాక్ట్ అధ్యాపకులు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని వేడుకున్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ప్రాంగణానికి సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో 1100 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారని, విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తున్నారని, ఒకవైపు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్య నందిస్తూ, అంతేకాకుండా అన్ని విశ్వవిద్యాలయాల్లో పరిపాలన బాధ్యతలను సైతం నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయాల రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ నాయకులు డాక్టర్ నారాయణ గుప్తా, డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాత నోటిఫికేషన్ కు వెళ్లాలని కోరారు.ఉన్నత విద్యా మండలి చైర్మన్ ద్వారా సీఎం శ్రీ రేవంత్ రెడ్డికి విన్నపించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉందని తొందరలో సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసయ్య, డాక్టర్ రమాదేవి, శ్రీకాంత్, డాక్టర్ నిరంజన్, దిలీప్, డాక్టర్ సరిత, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ కేసులతో కోర్టు ల చుట్టూ తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.....




సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా... ఎన్నికల సమయం లో బి ఆర్ ఎస్ నాయకులు అక్రమ కేసులు పెట్టి నందుకు కోర్టుల కు చుట్టూ తిరుగుతున్నామని కాంగ్రెస్ పార్టీ డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్ అన్నారు. ఎన్నికల సమయం లో పెట్టిన కేసు లో భాగంగా వికారాబాద్ జిల్లా కోర్టు హాజరైనారు. కోర్టులో రామచంద్రారెడ్డి రమేష్ కుమార్ రత్నా రెడ్డి కోర్టు లో హాజరైనారు.వారు మాట్లాడు తూ బి ఆర్ ఏ స్ పార్టీ నాయకులు అక్రమ కేసులు పెట్టడం జరిగింది వారు అన్నారు.

## తప్పిన పెను ప్రమాదం.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం మమదాన్ పల్లి గ్రామ సమీపంలో గాలివానకు రైల్వే పట్టాలపై విరిగిపడ్డ చెట్లు. చుట్టుపక్కల రైతులు అప్రమత్తమై రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో జరిగింది. పెద్ద ప్రమాదం తప్పి దాని పేర్కొన్నారు.

## కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం..





సత్యమేవ జయతే/హత్నూర: మండలంలోని కోన్యాల గ్రామంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన వర్షంతో రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తూకానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది. ఆరబోసిన ధాన్యం తేమశాతం వచ్చి మరో నాలుగు ఐదు రోజుల్లో తూకానికి వెళదాం అనుకున్న తరుణంలో కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయి రైతులను ఆవేదనకు గురిచేసింది. మండలంలో ఎండగా ఉండి సాయంత్రం ఒక్కసారిగా వర్షం కురిసింది.ఆయా గ్రామాలలో వరి ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. ధాన్యాన్ని తడవకుండా కవర్లు కప్పడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు లేక రైతులు కిరాయికి తీసుకువచ్చి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. పూర్తిగా ఆరిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని తేమశాతానికి ముడి పెట్టకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## అర్హులైన లబ్ధిదారుల పేర్లను ఎంపిక చేసిన స్పెషల్ ఆఫీసర్.



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవిందరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారుల ఎంపికను స్పెషల్ ఆఫీసర్ యూసుఫ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో పారదర్శకంగా ఎల్ 1 జాబితాలో అసలైన అర్హులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ఇండ్లు లేని నిరుపేదలకు గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేతన...వేదన.. మూడు నెలలుగా జీతాలు లేవు

### కుటుంబాల పోషణకు అపసోపాలు

### - ఆర్థిక కష్టాల బారిన ఫీల్డ్ అసిస్టెంట్లు

### - కలెక్టరేట్ ఎదుట ధర్నా



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : ఉపాధి హామీ క్షేత్రసహాయకుల విషయంలో ఏరుదాటినంక తెప్ప తగలేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులే కాదు.. ఉపాది కూలీలకు పనులు చూపే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా క్రమబద్ధీకరిస్తామని, వారికి పేస్కేలు అమలు చేయటంతో పాటు వేతనాలు పెంచుతాం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని బడాయి మాటలు చెప్పి, ఓట్లు కొల్లగొట్టిన నాటి కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా క్రమబద్ధీకరణ మాట దేవుడెరుగు%ౌ% కనీసం తమకందించే నేసవారి వేతనాలు కూడా సక్రమంగా అందజేయటం లేదని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏనెలకానెల చెల్లించాల్సిన జీతాలు మూడు నెలలు దాటి నాలుగో నెల కావస్తున్నా, తమ బ్యాంకు ఖాతాల్లో జమచేయకపోవటంతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని వాపోతున్నారు. తమపై ఆధారపడ్డ వారికి బుక్కెడు బువ్వ కోసం బంధు, మిత్రుల వద్ద తెచ్చిన చేబదులు కూడా తిరిగి ఇవ్వక, అప్పు కోసం ఇతరుల వద్దకు వెళ్ళలేక పస్తులుండాల్సిన దుస్థితి దాపురిస్తోందని కన్నీటి పర్యంతమవుతున్నారు. తాము పడుతున్న ఇబ్బందులు ప్రజావాణిలో నివేదించి అధికారులను వ్యక్తిగతంగా కలిసి తమ బాధలు తీర్చాలంటూ వేడుకున్నా ఫలితం కావరావటంతో రోడ్డున పడ్డారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట మూకుమ్మడి నిరసనకు దిగారు. అయినా, అధికారులు స్పందించకపోవటంతో ప్రధాన ద్వారం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు.

జిల్లా వ్యాసంగా 215 నుంచి 220 మంది క్షేత్ర సహాయకులు వివిధ గ్రామాల్లో ఎంఏనారీజిఎస్ విభాగంలో విదులు నిర్వహిస్తున్నారు. వీరికి రూ.7,500 నుంచి మొదలు రూ.12,400 వరకు ప్రతీ నెల వేతనాలు అందజేస్తున్నారు. అయితే, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు వేతనాలు విడుదల చేయలేదు. వచ్చే నెలలో వస్తాయంటూ ఎప్పటికప్పుడు అధికారులు మభ్యపెడుతున్నారని, అప్పోసప్పో చేసి కుటుంబాలను పోషించుకుంటుండగా, ఈనెల అయినా వేతనాలు అందజేయాలని అధికారులను కోరితే ఉలుకూ పలుకూ లేకపోవటంతో కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగినట్లు ఫీల్డ్ అసిస్టెంట్స్ అండ్ అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ అనంతరం పట్టించుకోకపోవటం శోదనీయమన్నారు. తమకు లాభం కలుగుతుందనే ఆశతో కాంగ్రెస్కు ఓట్లేసి, గలిపించుకుంటే అన్యాయమే జరుగుతోందంటూ మండిపడ్డారు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీ మేరకు తనుకు వేస్కేల్ వర్తంపజేస్తూ, నెలకు రూ.25వేల వేతనం అందజేయాలని ఆరోగ్య కార్డులు అందించి, విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్సియేషియా విడుదల చేస్తూ, వారి కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సకాలంలో ప్రభుత్వం స్పందించకపోతే తమ ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మద్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు కలెక్టరేట్ ప్రధానద్వారం ఎదుట బైకాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారూ. ఈ ధర్నాలో సంఘం ప్రతినిధులు ఎండి. ఖలీషా, రవి, అంజిబాబు, హనుమాండ్ల యాదగిరి, సుజాత, వాణి, రమతో పాటు 50 మందికి పైగా క్షేత్రమహాయకులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు.

కాంగ్రెసును నమ్మితే మా ఆశలు పుచ్చి బుర్రలయ్యాయి

ఎండి.ఖలీషా, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా నాయకుడు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లేస్తే, మా ఆశలన్నీ పుచ్చిన బుర్రలైపోయాయి. మాకు పేస్కేల్ వర్తింపజేస్తామని, కన్సాల్డేటెడ్ పే కింద నెలకు రూ.25వేల వేతనమిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించటంతో మేమంతా ఏకపక్షంగా ఆపార్టీకి మద్దతు తెలిపాము. మాకుటుంబాలతో పాటు, బంధువులు, మిత్రుల ఓట్లు కూడా వేయించాము. ఎన్నికలైపోయి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆపార్టీ నాయకులతో పాటు అధికార పదవులు అనుభవిస్తున్న ప్రజాప్రతినిధులు కూడా మమ్ములను పట్టించుకోవటం లేదు. వారి ఇళ్ళ చుట్టూ తిరిగి తిరిగి వెసారిపోయాము. కనీసం మా వేతనాలు కూడా సక్రమంగా విడుదల చేయకపోవటంతో, మా పిల్లల చదువుల ఫీజులు కూడా చెల్లించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాము. ఈ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే మాకు తగిన బుద్ధి చెప్పింది. వెంటనే జీతాలు విడుదల చేయకపోతే వరుస ఆందోళనలకు కార్యచరణ రూపొందిస్తాం. ప్రభుత్వ వ్యతిరేక
ఉద్యమం మొదలుపెడుతాం.

- ఈ ప్రభుత్వం మమ్మల్ని మోసం చేసింది

%-% సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్, చేగుర్తి

మమ్మల్ని గెలిపించుండి.. మీకు పేస్కేల్ ఇస్తానంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉపాది పనుల వద్దకొచ్చి వేడుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారంలోకి వచ్చినాక మమ్ములను మోసం చేశారు. అసలు పేస్కేల్, క్రమబద్ధీకరణ కాదు. కనీసం మా వేతనాలు కూడా ఈ ప్రభుత్వం సక్రమంగా అందజేస్తలేదు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన మేనుంతా మాట మీద నిలబడి కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓట్లేసినం. ఇప్పుడు అందుకు తగ్గ ఫలితం అనుభవిస్తున్నాం. ఇంట్లో ఎవరైనా ఆనారోగ్యం సాలైతే ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు కూడా చేతిలో చిల్లిగవ్వ లేని దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. మా బాధలు చెప్పుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల వద్దకెళ్ళినా మమ్మల్ని కలిసి, మాకు సమాదానం చెప్పేందుకు కూడా అంగీకరించడం లేదు. మాకు న్యాయం చేస్తామంటే నమ్మిన పార్టీ మమ్ముల్ని నట్టేట ముంచుతున్నది. వెంటనే జీతాలు విడుదల చేయాలి. ఇచ్చిన హామీలు అమలు చేయాలి. లేకుంటే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పనితీరును ఎండగడుతాం.

# రైల్వే స్టేషన్ అభివృద్ధిపై సమీక్ష







### రైల్వే స్టేషన్ అభివృద్ధిపై సమీక్ష

### జహీరాబాద్ పార్లమెంటరీ సభ్యుడు సురేష్ కుమార్ శేట్కార్

### సత్య మేవ జయతే

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

### రైల్వే స్టేషన్ అభివృద్ధిపై సమీక్ష

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే స్టేషన్ ప్రవేశ దారి వెడల్పు పనుల్లో 28 మీటర్లు మాత్రమే వెడల్పు చేయాలని మధ్యలో నుండి 14 మీటర్లు ఎడమవైపు 14 మీటర్లు కుడివైపు ఉన్న షాపులు మాత్రమే తొలగించాలన్నారుషాపులు పోయిన యజమానులకు త్వరలో రైల్వే డిపార్ట్మెంట్ వారు నిర్మించే దుకాణ సముదాయాల్లో వారికి కేటాయించాలన్నారు రైల్వే ప్రయాణికులకు మరుగుదొడ్లు లేక చాలా అసౌకర్యంగా ఉందన్నారు అలాగే రైల్వే గేటు వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఫ్లైఓవర్ బ్రిడ్జ మూడు నుంచి ఆరు నెలల లోపు కట్టాలని అన్నారుఎంపీ సురేష్ షట్కర్ గారు మాట్లాడుతూ ఏ ఆర్ ఎస్ ఎస్ స్కీం లో భాగంగాకామారెడ్డి రైల్వే స్టేషన్ మోడల్రైల్వే స్టేషన్ గా నిర్మించబడుతుందన్నారు స్థానికుల సౌకర్యం కొరకు రెస్ట్ రూమ్ లో నిర్వహించడం జరుగుతుంది ప్రయాణికుల కొరకు అత్యధిక క్యాంటీన్ నిర్మాణం కూడా జరుగుతుంది ప్రయాణికులు రెండో నెంబర్ ప్లాట్ ఫారం. పై ట్రైన్లు ఎక్కువ నిలుస్తున్నాయన్న కరణంగా అధికారులకు సాధ్యమైనంత వరకు ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పై ట్రైన్ లు నిలపాలని అన్నారు పాత రాజంపేట వద్ద ఒకటి కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు నుండి ఒక ఫ్లైఓవర్ బ్రిడ్జి కొరకు ప్రతిపాదనలు పంపించాము త్వరలో అవి పూర్తవుతాయి అన్నారు.

ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ టి పి ఎస్ తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపగలరా.. ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకుడు జ్ఞానేశ్వర్

సత్యమేవ జయతే - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అన్ని అర్హతలు ఉన్న యూనివర్సిటీ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు డా. జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు. మూడో రోజు సమ్మెలో భాగంగా సోమవారం నాడు విధులు బహిష్కరించి పాలమూరు యూనివర్సిటీ ఎదుట ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. అధ్యాపకుల అరెస్టులతో ఉద్యమాన్ని ఆపగలరా.? అని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులను అరెస్టు చేయడాన్ని ముక్తకంఠంతో నిరసించారు. నోటికి నల్ల బట్టలు ధరించి అధ్యాపకులు నిరసన తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా శాంతియుత నిరసనలు, ఆందోళనలకు అడ్డుపడితే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీవో 21 వెంటనే రద్దు చేయాలన్నారు. నెట్,




సెట్, పీహెచ్‌డీ అర్హత ఉన్న ఒప్పంద అధ్యాపకులందరినీ భేషరతుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేదంటే యూజీసీ పే స్కేల్‌తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

## సీఆర్పీఎఫ్ డీఎస్పీ కేకేవీ రెడ్డికి ప్రెసిడెంట్ పోలీస్ మెడల్



సత్యమేవ జయతే - భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెర్ల వాసి, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) డీఎస్పీ కర్రి కసి విశ్వేశ్వర (కేకేవీ) రెడ్డికి అత్యున్నత పురస్కారం దక్కింది. గత 36 ఏళ్ల సర్వీస్‌లో ఎస్పీజీ సహా పలు కీలక బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించినందుకు గాను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ డిస్టింగ్విష్డ్ సర్వీసెస్ (విశిష్ట సేవలకు రాష్ట్రపతి పోలీసు పతకం) అందుకున్నారు. సీఆర్పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న మధ్యప్రదేశ్‌లోని నీమూచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేకేవీ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.

కేకేవీ రెడ్డి సీఆర్పీఎఫ్‌లో 36 ఏళ్లుగా వివిధ హెూదాల్లో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పనిచేశారు. ప్రధాన మంత్రులకు భద్రతకు కల్పించే అత్యంత కీలక బలగమైన ఎస్పీజీలో సుదీర్ఘంగా 11 ఏళ్లు పని చేశారు. ఎస్పీజీలో పనిచేస్తున్న సమయంలో ఉత్తమ సేవలకు గాను కేకేవీ రెడ్డికి 2016లో ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ దక్కింది. ఈ అవార్డును 2017లో న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా అందుకున్నారు. కేకేవీ రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ రామంతపూర్‌లోని సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## పురుషులు ఈ ఆహారాలకు దూరంగా ఉండాల్సిందే.. లేదంటే మొదటికే మోసం వస్తుంది జాగ్రత్త.



. సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తినాలన్న విషయం అందరికీ తెలిసిందే. పోషకాహారం తింటేనే మన శరీరానికి కావల్సిన పోషకాలు లభించి మనం శక్తివంతంగా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. అలాగే రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అయితే పురుషుల ఆరోగ్యం విషయానికి వస్తే వారు కొన్ని రకాల ఆహారాలను తినకూడదు. అవి వారి ఆరోగ్యంపై నెగెటివ్ ప్రభావాన్ని చూపిస్తాయి. ముఖ్యంగా సంతానం పొందాలని చూస్తున్న పురుషులు కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే అది వారి సంతాన సాఫల్యతపై ప్రభావం చూపిస్తుంది. వారిలో టెస్టోస్టిరాన్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు తగ్గుతాయి. కనుక పురుషులు తాము రోజూ తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించడం అవసరం. ఏయే ఆహారాలను వారు తీసుకోకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రాసెస్డ్ ఫుడ్స్..

ప్రాసెస్ చేయబడిన మాంసాహారం తింటే పురుషుల ఆరోగ్యంపై నెగెటివ్ ప్రభావం పడుతుంది. బేకరీలు, ఫుడ్ కోర్టులు, ఇతర ప్రదేశాల్లో లభించే ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను తింటే పురుషుల్లో వీర్యం శాతం తగ్గుతుందని, శుక్ర కణాల నాణ్యత కూడా తగ్గుతుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. కనుక తరచూ ఇలాంటి ఫుడ్స్‌ను తింటున్న పురుషులు ఇకనైనా వాటికి దూరంగా ఉండాలి. లేదంటే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. సంతానం కలిగే అవకాశాలు తగ్గిపోతాయి. అలాగే కొవ్వు ఎక్కువగా కలిగిన పాలు, క్రీమ్, చీజ్ వంటి ఉత్పత్తులను తీసుకోవడం వల్ల పురుషుల్లో టెస్టోస్టిరాన్ స్థాయిలు తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. అందుకనే కొందరు బాలురు చిన్నతనంలోనే ఊబకాయంతో ఉంటారు. వారిలో ఛాతి కూడా బాలికల్లా పెరిగి కనిపిస్తుంది. ఇవన్నీ హార్మోన్ల అసమతుల్యత వచ్చే సమస్యలు. కనుక పురుషులు ఈ ఆహారాలకు దూరంగా ఉంటే మంచిది.

సోయా ఉత్పత్తులు..

సోయా ఉత్పత్తులకు కూడా పురుషులు దూరంగా ఉండాలి. ఇవి కూడా వారిలో హార్మోన్ల అసమతుల్యతను కలిగిస్తాయి. సోయా తోఫు, సోయా పాలు, మీల్ మేకర్ వంటి ఆహారాలను తీసుకోకూడదు. ఇవి ఫైటో ఈస్ట్రోజన్స్ అనే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇవి స్త్రీ హార్మోన్లను ప్రేరేపిస్తాయి. కనుక పురుషులు ఈ ఆహారాలను తీసుకుంటే వారిలో స్త్రీ హార్మోన్లు పెరిగే అవకాశాలు ఉంటాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు తగ్గుతాయి. కాబట్టి పురుషులు సోయా ఉత్పత్తులకు కూడా దూరంగా ఉండాలి. అలాగే చేపలను తినే విషయంలోనూ జాగ్రత్తగా ఉండాల్సిందే. కాలుష్యం అధికంగా ఉండే చెరువులు లేదా నదుల నుంచి పట్టుకు వచ్చిన చేపల్లో పాదరసం, ఇతర టాక్సిన్లు, భార లోహాలు అధికంగా ఉండే ప్రమాదం ఉంటుంది. అలాంటి చేపలను తింటే పురుషుల్లో టెస్టోస్టిరాన్ స్థాయిలు తగ్గుతాయి. ఇది సంతాన లోపానిక దారి తీస్తుంది. కనుక చేపలను తినే పురుషులు ఈ విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి.

మద్యం..

ఎప్పుడో ఒకసారి రెండు పెగ్గులు లేదా 300 ఎంఎల్ మోతాదులో బీర్ వంటివి సేవిస్తే ఆరోగ్యానికి ప్రయోజనమే కలుగుతుందని వైద్య నిపుణులు చెబుతుంటారు. కానీ చాలా మంది పురుషులు లిమిట్ దాటి మద్యం సేవిస్తుంటారు. కొందరు రోజూ విపరీతంగా మద్యం సేవిస్తుంటారు. ఇది పురుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. మద్యాన్ని అధికంగా సేవిస్తే పురుషుల్లో లైంగిక సామర్థ్యం తగ్గుతుంది. వీర్యం ఉత్పత్తి, శుక్ర కణాల నాణ్యత కూడా తగ్గిపోతాయి. ఇది పురుషుల్లో సంతాన లోపానికి కారణం అవుతుంది. కాబట్టి మద్యాన్ని మితంగా సేవించాలి. లేదా పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. అలాగే సాఫ్ట్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్, కృత్రిమ పదార్థాలు వేసి తయారు చేసిన జ్యూస్‌లకు కూడా పురుషులు దూరంగా ఉండాలి. ఇలా కొన్ని రకాల ఆహారాలకు పురుషులు దూరంగా ఉంటే వారిలో సంతాన లోపం సమస్య రాకుండా అడ్డుకోవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# లంచం ఎందుకు ఇవ్వాలి.. ప్రజావాణిలో డీసీని నిలదీసిన మహిళలు

సత్యమేవ జయతే - మల్కాజిగిరి

మల్కాజిగిరి : మల్కాజి గిరి సర్కిల్ కార్యాలయంలో ఇవాళ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెయ్యి తడిపితే కానీ పని చెయ్యరా అంటూ మహిళలు డీసీ రాజును నిలదీశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. చెట్ల కొట్టివేత, శానిటైజేషన్, టౌన్ ప్లానింగ్‌లో, స్ట్రీట్ లైట్స్ డిపార్ట్‌మెంట్‌లో ఏ పని కూడా చెయ్యి తడపకుండా జరగట్లేదని ప్రజలు డీసీ రాజు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. విమలాదేవినగర్‌కు చెందిన సత్య, విష్ణుపురికి చెందిన శారద తమ దగ్గర నుంచి హార్టికల్చర్ సూపర్‌వైజర్ వెంకటేష్ డబ్బులు తీసుకున్నాడని, పని చెయ్యమంటే అసభ్యంగా మాట్లాడుతున్నాడని ఫిర్యాదు చేశారు. అధికారులు చేయాల్సిన పనికి మేము లంచం ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. దోమల సమస్య ఘోరంగా ఉందని, ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

శివపురి కాలనీలో హార్టికల్చర్ ఆఫీసర్‌పై కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు హార్టికల్చర్ సూపెర్‌వైజర్ మహేశ్వరి ఎంక్వయిరీకి రాగా, కాలనీ వాసులు ఆమెను నిలదీశామని అన్నారు. చాలాసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చినా, డబ్బులు సమర్పించుకున్నా వెంకటేష్ ఆగడాలు ఆగట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్‌వైజర్ వెంకటేష్ తమతో నోటికొచ్చినట్లు అసభ్యంగా మాట్లాడుతున్నాడని, మహిళల పట్ల ఈ విధంగా మాట్లాడటం సరి కాదని అన్నారు.



ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ బీజేపీ కార్పొరేటర్ శ్రావణ్, బక్క నాగరాజ్, సీతారాం కృష్ణ, నందు, సుబ్బారావు, సూరజ్ సింగ్, విజయ్ కుమార్, వెంకటేష్, సత్య, శారదా, సులోచన, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సందేశాన్ని గడప గడపకు వివరించాలి..

## బీఆర్ఎస్ రజతోత్సవ సభపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

సత్యమేవ జయతే - నర్సాపూర్

నర్సాపూర్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఇవాళ మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గం నుండి 60 బస్సులు 180 కార్లతో రజతోత్సవ సభకు తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం సూచన మేరకు ఎండలు అధికంగా ఉండడం, సభ జరిగే స్థలం దూరంగా ఉండడంతో గ్రామాల నుండి పరిమిత సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలిరావాలని అన్నారు. ఉదయం 11 గంటల వరకు మండల కేంద్రమైన వెల్దుర్తికి చేరుకొని అక్కడి నుండి ర్యాలీగా ఎల్కతుర్తి సభకు రావాలని నాయకులకు సూచించారు.

పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చే సందేశం వినడానికి రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని, సభకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ సందేశాన్ని గ్రామాలకు వెళ్లి గడప గడపకు వివరించాలని అన్నారు. అమలు కాని 420 హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర గడుస్తున్నా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు.

సాధారణంగా ఎమ్మెల్యేలకు వచ్చే నిధులను సైతం మంజూరు చేయడం లేదని..నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం మంత్రులను కలిసిన అధికారులకు ప్రతిపాదనలు పంపినా ఎలాంటి స్పందన లేదని, నిధుల విడుదలలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దుష్టపాలనను చేస్తుందని నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నిండా ముంచిందన్నారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉండి వారి సమస్యలపై పోరాటాలు చేసి అభివృద్ధి పనులను సాధించుకోవాలని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.



మల్లన్న గుట్ట వద్ద ప్రత్యేక పూజలు..

మండల పరిధిలోని బస్వాపూర్ పంచాయతీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం మల్లన్న గుట్ట వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వయంబు శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాయకులు భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, రమేష్ గౌడ్, పడిగే నరసింహులు, అశోక్ రెడ్డి, తోట నరసింహులుతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ భారతితో శాశ్వత పరిష్కారం : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



కోదాడ : భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్ఎస్‌వీ ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భూ భారతి చట్టం ఈ నెల 14న ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తెలిపారు. తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని, అక్కడ ఏమైనా సమస్యలు పరిష్కారం కాకపోతే చట్టంలో మార్పులు తెచ్చి తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తారని తెలిపారు.

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు.. మాట్లాడుతూ రైతు సంకెళ్లు విడిపించేలా భూ భారతి చట్టంను తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని, ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ వాజీద్ అలీ, ఎంపీడీఓ రామచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేశ్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోదాడ మండలాధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మండలపు శేషు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మా భూమి గుంజుకొని,మమ్ములను బెదిరింపులకు గురి చేస్తున్నారు

## మాదిగ కులం పేరుతో బూతులు తిడుతున్న భూ కబ్జాదారులు

**హైకోర్టు తీర్పులను బేఖాతరు చేస్తున్నదేవరకొండ సత్యనారాయణ, దేవరకొండ నరసింహ చారి,**

**- అయ్యా మాకు న్యాయం చేయండి,**

**- ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామ్ చందర్ గారిని ఆశ్రయించిన, బాధితులు,**

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భూమ్ నగర్ లో తమకు సంబంధించిన భూమిలో కొంతమంది సంబంధం లేని వ్యక్తులు భూమి ఇల్లు, కబ్జా చేసి, తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, మాదిగ కులం పేరుతో బూతులు తిడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తూ చంపడానికి ప్రయత్నిస్తున్నారని, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామచందర్ గారికి బాధితులు ఫిర్యాదు చేశారు, సోమవారం ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లో, పెద్దపల్లి, బూమ్,నగర్ కు సంబంధించిన ఇల్లు భూమికి సంబంధించిన సమస్య విషయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మన్యంపల్లి యేసుమని, రాజ్యలక్ష్మి లు, సోమవారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామ్ చందర్ గారిని కలిశారు,, పెద్దపల్లి భూమ్ నగర్ లో తమ, భర్తల కష్టార్జితంతో సర్వే నెంబర్ 668 లో కొనుగోలు చేసిన



భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండతో, పెద్దపల్లికి చెందిన దేవరకొండ సత్యనారాయణ దేవరకొండ నరసింహ చారి లు, జిల్లా కోర్టు నుండి హైకోర్టు వరకు మాకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ కోర్టు తీర్పులను కూడా ధిక్కరించి మమ్ములను మాదిగ లంజలు అంటూ కులం పేరుతో తిడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు, పెద్దపల్లి భూమ్ నగర్ లో 204o204 గజాలకు సంబంధించిన, భూమిపై కన్ను వేసిన కొంతమంది రాజకీయ నాయకులు తమ భూమిని కబ్జా చేయాలన్న దురుద్దేశంతో, దేవరకొండ సత్యనారాయణ దేవరకొండ నరసింహ చారి లను ఉసిగొలిపి మమ్ముల అనేక ఇబ్బందులకు మానసిక వేదనకు గురి చేస్తూ మాదిగ కులం పేరుతో అవమానపరుస్తూ మాదిగ లంజలు అంటూ, కులం పేరుతో తిడుతున్నారని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామచందర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు, దీనిపై నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు సీరియస్ అయ్యారు, వారి వినతిపత్రాన్ని స్వీకరించి, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడుతానని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు, తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన తమకు సంబంధించిన భూమిలో సంబంధం లేని వ్యక్తులు కలుగ చేసుకొని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాదిగ కులం పేరుతో చెప్పరాని బూతులు కులం పేరుతో తిడుతున్నారని వారు నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామ్ చందర్ గారికి ఫిర్యాదు చేశారు శ్రీ, వడ్డేపల్లి రామచందర్ సానుకూలంగా స్పందించారు, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు,కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై,ఎస్సీ మాదిగ కులం పేరుతో తిడుతూ బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెదిరింపులు హత్యాయత్నం తదితర చట్ట పరిధిలో వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామచందర్ గారిని కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ శ్రీమామిడిపల్లి బాపయ్య గారు, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీబొంకూరి మధు గారు, మాజీ జెడ్పిటిసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ లంక సదయ్య గారు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ మంథన లింగయ్య గారు, జిల్లా కోకన్వీనర్ శ్రీ సంకన పల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శ్రీబాసంపల్లి కొండయ్య గారు, దళిత నాయకులు శ్రీ కుక్క కనకరాజు వారు, శ్రీకుక్క మల్లేష్ గారు, శ్రీ సతీష్ గారు, తదితరులు ఉన్నారు.

# ఉన్నట్లుండి సడెన్‌గా గుండె కొట్టుకునే వేగం పెరిగిందా.. తరచూ ఇలా జరుగుతుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

కరోనా అనంతరం చాలా మందికి గుండె జబ్బులు వస్తున్న విషయం తెలిసిందే. కోవిడ్ టీకాల వల్లే ఇలా జరుగుతుందని చాలా మంది వాదిస్తున్నా ఇందులో ఇంకా స్పష్టత రాలేదు. అయితే కారణాలు ఏమున్నా ప్రస్తుతం చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. చాలా మందికి గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తున్నా వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ప్రాణాలను కోల్పోతున్నారు. అయితే గుండె పోటు వచ్చే ముందు చాలా మందిలో కనిపించే లక్షణం.. గుండె అసాధారణ రీతిలో కొట్టుకోవడం. దీన్ని చాలా మంది సరిగ్గా గమనించరు. అయితే ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి.

జాగ్రత్త అవసరం..

కొందరికి గుండె ఉన్నట్లుండి సడెన్‌గా వేగంగా కొట్టుకోవడం ప్రారంభమవుతుంది. అసాధారణ రీతిలో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. దీంతో శరీరం అంతటా చెమటలు పడుతుంటాయి. ఆందోళనగా ఉంటారు. తమ చుట్టూ ఏం జరుగుతుందో అర్థం కాదు. అయోమయానికి గురవుతారు. తల తిరగడం, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కానీ కొంత సేపటికి అంతా సెట్ అవుతుంది. దీంతో తరువాత ఈ పరిస్థితి గురించి మరిచిపోతారు. ఇది దీర్ఘకాలంలో గుండె పోటుకు దారి తీస్తుంది. దీంతో ప్రాణాలను కోల్పోతారు. అయితే ఈ పరిస్థితి వచ్చినప్పుడే తగిన జాగ్రత్తలను పాటిస్తే గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ప్రాణాలను నిలుపుకోవచ్చు.

కారణాలు ఇవే..

అయితే ఇలా గుండె కొట్టుకునే వేగం సడెన్‌గా పెరిగేందుకు పలు కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, కాఫీ, టీ, ఎనర్జీ డ్రింక్స్‌ను మోతాదు మించి అధికంగా తాగడం, మద్యం ఎక్కువగా సేవించడం లేదా పొగ తాగడం, అతిగా వ్యాయామం చేయడం, శారీరక శ్రమ అధికంగా చేయడం, నిద్ర లేకపోవడం వంటి కారణాల వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు మందులను వాడుతుంటే వారిలోనూ ఇలా జరుగుతుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గినా, రక్తహీనత ఉన్నా, జ్వరం వచ్చినా, గుండె సమస్యలు ఉన్నా, దగ్గు లేదా జలుబు మందులను వాడుతున్నా, ఆస్తమా ఉన్నవారిలో, పలు రకాల మందులను వాడే వారిలో ఇలా గుండె కొట్టుకునే వేగం అప్పుడప్పుడు పెరుగుతూ ఉంటుంది.

డైట్ పాటించాలి..

ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. దీంతో మీకు గుండె సమస్య ఉన్నదీ లేనిదీ నిర్ధారిస్తారు. ఒక వేళ సమస్య ఉంటే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే ఈ సమస్య ఉన్నవారు మెగ్నిషియం, పొటాషియం అధికంగా ఉండే ఆహారాలను తినాలి. ముఖ్యంగా అరటి పండ్లు, అవకాడోలు, ఆకుకూరలు, నట్స్‌ను అధికంగా తినాలి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే రోజూ కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. ఈ జాగ్రత్తలను పాటిస్తూ వైద్యులు ఇచ్చే మందులను తీసుకుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# ధాన్యం రవాణా లో జాప్యం వద్దు

## - పౌర సరఫరా శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్

## - మాచన రఘునందన్



సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి..సేకరించిన వడ్ల ను సాధ్యమైనంత త్వరిత గతిన మిల్లు ల కు రవాణా చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు పెద్ద అడిశర్ల పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఎట్టి పరిస్థితుల్లో నూ.. లారీలు,బండ్లు లేవు అన్న ప్రశ్న తలెత్తకుండా ట్రాన్స్పోర్ట్ గుత్తేదారు బాధ్యత వహించాల్సి ఉందని రఘునందన్ సూచించారు. వాతావరణం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి వల్ల,తూకం ఐన ధాన్యం ను ఎప్పటికప్పుడు ఆలస్యం చేయకుండా సత్వరమే మిల్లు ల కు తరలించాలని పి పి సి నిర్వాహకులకు స్పష్టం చేశారు.రైతులకు తాగు నీరు,నీడ కోసం టెంట్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక మిల్లు కు చేరిన ఓ లారీ ట్రక్ షీట్ ను తనిఖీ చేశారు. రఘునందన్ వెంట ఆర్ ఐ కే వెంకటేశ్ ఉన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మునగలవీడు గ్రామస్తులు



సత్యమేవ జయతే - మహబూబాబాద్

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నెల్లికుదురు -మహబూబాబాద్ ప్రధాన రహదారిపై గ్రామస్తులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ మునిగలవీడు గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే రక్షిత మంచినీటి బావి మోటరు కాలిపోయి వారం రోజులు అవుతున్నది. అధికారులు మాత్రం మరమ్మతులు చేపించకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆరోపించారు.గ్రామపంచాయతీలో రూపాయి కూడా లేదని మీరు మరమ్మతులు చేయించుకోండి బిల్లు వచ్చాక మీకు చెల్లిస్తామని నిర్లక్ష్యంగా పంచాయతీ కార్యదర్శి సమాధానమిస్తున్నాడని ఆరోపించారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని అధికారులను డిమాండ్ చేశారు. ధర్నాతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పండి. పోలీసులు జోక్యం చేసుకొని గ్రామస్తులను శాంతింపజేసి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, దేవేందర్, నాగన్న, సుధాకర్, శ్రీశైలం, వెంకన్న, ప్రవీణ్, శేఖర్, వీరస్వామి, రాము, తదితరులు పాల్గొన్నా

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వృద్ధురాలి చేయూత.. పెద్ది సుదర్శన్ రెడ్డికి పెన్షన్ డబ్బుల అందజేత



సత్యమేవ జయతే - నర్సంపేట్

నర్సంపేట్ : వృద్ధుల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోతాడు అన్న దానికి వృద్ధురాలు నీలమ్మే సాక్ష్యంగా నిలిచింది. నర్సంపేట పట్టణ కేంద్రంలో వృద్ధాప్య పెన్షన్‌ను రజతోత్సవ సభకు అందజేసి ఆ వృద్ధురాలు అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా వృద్ధురాలు నీలమ్మను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలతో వృద్ధులు, ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని స్పష్టం చేశారు. ఈనెల 27న కేసీఆర్ తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వరంగల్ జిల్లాలో భారీ ఎత్తున జరగనున్న నేపథ్యంలో అందుకు అయ్యే ఖర్చుల కోసం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం రూరల్ మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన బయ్య నీలమ్మ అనే వృద్ధురాలు తనకు నెలకు రూ.2 వేల చొప్పున కేసీఆర్ అందించిన పెన్షన్ ను తన కుమారుడు భయ్యా నవీన్‌తో కలిసి నర్సంపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి అందజేసింది.

ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు తన ఒక నెల పెన్షన్‌ను విరాళంగా ఇవ్వడం, వృద్ధులు, ప్రజలు, పేదోళ్ల గుండెల్లో మాజీ సీఎం కేసీఆర్ పాతుకుపోయారని అందుకు ఈ సంఘటన ఉదాహరణ బయ్య నీలమ్మ అని మాజీ ఎమ్మెల్యే పెద్ది అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలతో పెన్షన్లు ఇతర లబ్ధిలు డబ్బులు పోగుచేసుకొని గ్రామ గ్రామాల నుంచి రజతోత్సవ సభకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన వితంతు వృద్ధ మహిళ నీలమ్మ తను కేసీఆర్ వల్ల లబ్ధి పొందానని కృతజ్ఞతతో ఒక నెల పెన్షన్ రూ.2వేలకు రజతోత్సవ సభ నిర్వహణ ఖర్చు కోసం విరాళంగా అందించడం అభినందనీయమని అన్నారు. విరాళం అందించిన నీలమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా వితంతు పెన్షన్ లబ్ధిదారురాలు నీలమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు గత ప్రభుత్వాలు నెలకు 200 మాత్రమే పెన్షన్ ఇచ్చేవారని.. కేసీఆర్ సార్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 2 వేల రూపాయల పెన్షన్ అందించడం జరిగిందని తెలిపారు. సార్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల కాలంలో ప్రతి నెల క్రమం తప్పకుండా పెన్షన్లు అందించి బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఖర్చుల కోసం తన వంతుగా సహాయం అందించడం సంతోషకరంగా ఉందని నీలమ్మ అన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ గద్వాలలో జరిగిన ముస్లిం మైనార్టీల ర్యాలీ విజయవంతం.






సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు గద్వాల జిల్లా కేంద్రంలో మత పెద్దల ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే విరమించుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుతూ, గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన ముస్లిం మైనార్టీల ర్యాలీ గద్వాల పట్టణంలో విజయవంతంగా, శాంతియుతంగా జరిగింది. ఉదయం 8 గంటలకు మక్కా మసీదు నుండి ప్రారంభమైన ర్యాలీకి అనేక రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అఖిలపక్షం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించి వక్ఫ్ బిల్లును వెంటనే విరమించికొని పక్షంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకతను చవిచూస్తుందని వారు హెచ్చరించారు.

వందల సంవత్సరాలుగా నిరాటకంగా కొనసాగుతున్న వక్ఫ్ బోర్డ్ దాని కార్యకలాపాలను ఇప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏమి వచ్చిందని ఆయా రాజకీయ పార్టీలు, అఖిలపక్షం ప్రశ్నించింది. ఇది పేద ముస్లింల సంక్షేమం కోసమే చేస్తున్నామని బిజెపి, ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు దుష్ప్రచారం చేస్తున్నాయిఅనీ గత అనేక సంవత్సరాలుగా మతసామరస్యాన్ని దెబ్బ తీసే విధంగా విష ప్రచారానికి పూనుకున్నాయని, ఆయా పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని వారు ఉద్ఘాటించారు. మక్కా మసీదు దగ్గర ప్రారంభమైన ర్యాలీకి కిష్టారెడ్డి బంగ్లా దగ్గర గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్ గారు మరియు ఎమ్మెల్యే గారి అనుచరులు ర్యాలీ లో పాల్గొని ప్రసంగించారు. వక్ఫ్ బిల్లును వెంటనే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన ప్రకటించారు. మైనార్టీల పోరాటానికి తాను సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. పాత బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్చార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవులు గారు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్సాక్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులోను, రాజ్యసభలోను పోరాటం చేసిందని, మందబలంతో బిజెపి పార్లమెంటులో బిల్లును సవరణ చేసుకున్నప్పటికీ పార్లమెంటు బయట ప్రజా క్షేత్రంలో ఓడిస్తామని అన్నారు. మైనార్టీలకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అదేవిధంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మద్దతు ప్రకటించి, నాయకులు మాట్లాడారు. అఖిలపక్ష జిల్లా చైర్మన్ మరియు బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు గారు, అవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అబ్బాస్ గారు, జబ్బార్ గారు మాట్లాడుతూ ఆవాజ్ కమిటీ తరపున ఈ నల్ల చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించడంతోపాటు దానికోసం చివరి వరకు పోరాడుతామని చెప్పారు. ఈ ర్యాలీలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కన్వీనర్ అతికూర్ రెహమాన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి గారు మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గారు, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మున్నాబాష గారు, కురువ పల్లయ్య, ఆటోమక్బుల్, రఫీ, మాట్లాడారు. దళిత సంఘాల నాయకులు ఆర్.మోహన్ గారు, పాలమూరు అధ్యయన వేదిక ఎక్బల్ పాషా గారు, మత పెద్దలు మౌలానా మొహమ్మద్ హాకీం సహబ్, మౌలానా అబ్బాస్ సహాబ్, మౌలానా ఉస్మాన్ సహబ్, మౌలానా మతులుబ్ హుస్సేన్ సాహబ్, ఎం ఆర్ పి ఎస్ హనుమంతు, రహమతుల్లా, ఆటో చాంద్, టవర్ మక్బూల్, యూనస్, దౌలత్, మరియు ఈ ర్యాలీ ప్రశాంతంగా, క్రమశిక్షణతో కొనసాగడానికి కృషి చేసిన వాలంటీర్లకు అందరూ అభినందలు తెలిపారు.

# భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టుల పునరుద్ధరణ.. సులభంగా భూ సమస్యలు పరిష్కారం : కలెక్టర్ క్రాంతి వల్లూరు





భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టుల పునరుద్ధరణ.. సులభంగా భూ సమస్యలు పరిష్కారం : కలెక్టర్ క్రాంతి వల్లూరు

సత్యమేవ జయతే - జహీరాబాద్

జహీరాబాద్ : భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పరచుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇవాళ సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మొగుడుంపల్లి గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టం అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ క్రాంతి వల్లూరు మాధురితో కలిసి పాల్గొన్నారు. ఇవాళ సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మొగుడుంపల్లి గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టం అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ క్రాంతి వల్లూరు మాధురితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు.

భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం-2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు లేదా సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు.

భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్‌కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీల్ చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా ప్రతీ గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతీ సంవత్సరం గ్రామాలలో రికార్డ్ డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతీ గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

సాదాబైనామా పరిష్కారం కోసం..

ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాల్లో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు.

# తేమశాతం పేరుతో రైతులను సతాయిస్తే ఊరుకునేది లేదు : ఎమ్మెల్యే మేఘారెడ్డి



సత్యమేవ జయతే - వనపర్తి

వనపర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వహకులను హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని సోమవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా పెద్దమందడి మండలం బలిజపల్లి, వనపర్తి మండలం అంకుర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యం గురించి రైతులు అధైర్య పడవద్దని. కొనుగోలు కేంద్రాలలోని చివరిగింజ వరకు కొంటామని అన్నదాతలకు భరోసా కల్పించారు. బలిజపల్లి కొనుగోలు కేంద్రంలో నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించినా ఎందుకు పాటించడం లేదంటూ నిలదీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సరస్వతిని ఆదేశించారు. తేమ శాతం దొడ్డు వడ్లకు 17 శాతం, సన్న వడ్లకు 14 శాతం వచ్చినా వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. సిబ్బంది ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తనకు ఫోన్ చేయాలని సెల్‌ఫోన్ నెంబర్‌ను రైతులకు అందజేశారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి, వనపర్తి మండలాల తహసీల్దార్లు, అధికారులు, రైతులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలను అతిగా గారాబం చేయొద్దు : సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ భారతిరాణి






సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : పిల్లలను అతిగా గారాభం చేస్తే పాడైపోయే ప్రమాదం ఎక్కువగా ఉందని బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ భారతిరాణి అన్నారు. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో స్కోప్ ఆర్డి సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండల పరిదిలోని ఎస్‌బీఐ రిసోర్స్ ట్రైనింగ్ సెంటర్ నందు తల్లిదండ్రులకు సానుకూల దృక్పథంతో పిల్లల్ని పెంచడం ఎలా అనే అంశంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఏది అవసరమో, ఏది కోరికో తెలుసుకునేలా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. వారిలో సానుకూల దృక్పథం పెంపొందించడం ద్వారా పెద్దలను గౌరవించడం, తోటివారితో మర్యాదగా ప్రవర్తించడం, క్రమశిక్షణ, పట్టుదల, ఏదైనా సాధించగలననే నమ్మకాన్ని పెంపొందిస్తుందన్నారు. సంవత్సరం అంతా గారాబం చేస్తూ, బ్రతిమాలుతూ పిల్లల్ని పెంచి పరీక్షల సమయంలో వారిపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా ఒక్కసారిగా వారిపై ప్రతికూల ప్రభావం పడి పిల్లలు ఆగమవుతున్నారని, ఆత్మహత్యలు చేసుకోవడం, ఇంటి నుంచి వెళ్లిపోవడం లేదా మానసిక రుగ్మతలకు లోనై జీవిత కాలం తల్లిదండ్రులకు చేదు జ్ఞాపకాలని మిగులుస్తున్నట్లు చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఫోన్ చేసి సహాయం పొందవచ్చు అని తెలిపారు

స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో పిల్లలకు మొబైల్ ఫోన్ తప్పనిసరైందని, కానీ తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం వల్ల పిల్లలు అంతర్జాలంలో లైంగిక వేధింపులకు గురైతున్నట్లు వెల్లడించారు. ప్రతి నిమిషానికి 16 మంది బాలలు ఆన్‌లైన్‌లో రకరకాల వేధింపులకు గురవుతున్నారని, దీనిని నిలువరించకుంటే భవిష్యత్‌లో ప్రమాదం నివారించలేని స్థాయికి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఈ విషయాన్ని గమనించి తల్లిదండ్రులు వారిని సరైన మార్గంలో నడిపించాలన్నారు.

పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ఆన్‌లైన్ ద్వారా కూడా జరుగుతుందన్నారు. పిల్లలు తెలిసి తెలియక రకరకాల వెబ్‌సైట్లను ఓపెన్ చేయడం వాటిపట్ల ఆకర్షితులవడం తద్వారా వారు అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు అయితే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. సైబర్ సెల్ కానిస్టేబుల్ నాగేశ్వరావు మాట్లాడుతూ.. పిల్లలు, మహిళలు ఎక్కువగా ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారని, వ్యక్తిగత వివరాలను సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్‌లో ఉంచకూడదని తెలిపారు. అనవసరమైన లింకులపై క్లిక్ చేయొద్దన్నారు. ఆన్‌లైన్ మోసం జరిగిన గంటలోపు 1930 నంబర్‌కు ఫోన్ చేస్తే సాధ్యమైనంత వరకు పోగొట్టుకున్న నగదును తిరిగి ఇప్పించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కె.సుజాత, ఎస్బిఐ ఆర్‌టీసీ డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.ల

# గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చురుకుదనం, పట్టుదల ఎక్కువ

సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : పట్టణ ప్రాంత విద్యార్థుల కంటే గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులకు పట్టుదల, చురుకుదనం ఎక్కువ అని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం ను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, ప్రేరణ కలిపిస్తూ కొంత సేపు ముచ్చటించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ సమస్యలను దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారం కోసం ఇటు వీసీ తోనూ అటు ప్రభుత్వంతోనూ మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, హాస్టల్ వార్డెన్లు డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..



ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.

**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే.. మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.

**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.

**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.

**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.

**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.

ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.

**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు



జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం న్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

### అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

### 7 నుంచి 9 రకాలు

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.



### 1. అలర్జిక్ ఆస్తమా- ఉబ్బసం

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ.. ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.

2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ా%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

### 2. అలర్జిక్ రైనైటిస్

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరించడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

### 3. అలర్జిక్ సైనసైటిస్

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళ్లు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

### 4. అలర్జిక్ అర్టికేరియా

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

### 5. అలర్జిక్ కోలైటిస్

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

### ప్రధాన కారకాలు..

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

### చికిత్స విధానం

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

### యాంటీ ఐజీఈ థెరపీ

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

### ఔషధాలు

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

### కరోనా వ్యాక్సిన్ వల్ల

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.

# ప్రపంచంలో ఏకైక శ్రీకృష్ణ స్నేహితుడు సుదాముని ఆలయం.. ఎక్కడ ఉందంటే..









స్నేహానికి చిహ్నం శ్రీకృష్ణ, సుధాములు. అయితే శ్రీకృష్ణుడికి దేవుడిగా దేశ విదేశాల్లో మందిరాలు ఉన్నాయి. అయితే శ్రీకృష్ణుడు, తన స్నేహితుడైన సుధాముడితో కలిసి పూజలను అందుకుంటున్నా ఆలయం.. దేశంలో ఒకేఒక్కటి ఉంది. దానిని సుధామపురి అని పిలుస్తారు. మరి ఆలయం ఎక్కడ ఉంది. ఆలయ విశిష్టత గురించి తెలుసుకుందాం.. గుజరాత్ పోర్ బందర్ తాలూకాలో ఓ గ్రామంలో సుధాముడి జన్మించినందున ఆ ప్రాంతాన్ని సుదామపురి అని పేరు వచ్చింది. శ్రీ కృష్ణునిని లీలలు చూసి ఆనందించడానికే నారద మహర్షి మధు, కారోచన అనే దంపతులకు సుదాముడుగా జన్మించాడని ప్రతీతి.సుదాముడు జన్మించిన ఈ గ్రామంలో 12 వ 13వ శతాబ్దాల మధ్య సుధామ ఆలయం నిర్మాణం జరిగింది.

ఈ ఆలయం ప్రమంచంలోనే సుదామునికి నిర్మించిన ఏకైక ఆలయంగా ప్రఖ్యాతి చెందింది. సుదాముడు జన్మించిన ఈ గ్రామంలో 12 వ 13వ శతాబ్దాల మధ్య సుధామ ఆలయం నిర్మాణం జరిగింది. ఈ ఆలయం ప్రమంచంలోనే సుదామునికి నిర్మించిన ఏకైక ఆలయంగా ప్రఖ్యాతి చెందింది.రాజస్థాన్‌కు చెందిన రాజా వంశీకులు వివాహమైన తర్వాత కొత్త దంపతులు సుదాముని ఆలయానికి వచ్చి పూజలు చేయడం ఆచారం.ఈ ఆలయం గర్భగుడిలో సుదాముడు, ఎడమ ప్రక్కన సుధాముడి భార్య సుశీల, కుడిప్రక్కన శ్రీ కృష్ణుడు ఆశీనులై దర్శనమిస్తారు.యాభై స్థంభాలతో నిర్మించబడిన మహామండపం తర్వాత గర్భగుడి వుంది.

ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ద్వారపాలకుల విగ్రహాలు ఆకట్టుకుంటాయి. గర్భగుడికి మీద ఉత్తర దేశ బాణీలో ఎత్తైన విమానం కనిపిస్తుంది. ఆలయానికి చుట్టూ నందనవనం, సుదాముడు ఉపయోగించిన బావి ఉన్నాయి. పూజావేళలు: ఈ ఆలయంలో నిత్యం రాత్రి ఏడు గంటలకు సంధ్యా హారతి, స్వామివారికి 'దామాజీ తండుదల్' (కుచేలుని అటుకులు)లను నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ అటుకుల ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులకు సిరిసంపదలు, కోరుకున్న కోర్కెలు తీరతాయని నమ్మకం. ఇక అక్షయ తృతీయ రోజున "కుచేలుని దినం" గా ఈ సుధామాలయంలో ఉత్సవాలు జరుపుతారు.

# భారత్‌లో అతి పొడవైన గ్లాస్ వంతెన.. ఆకాశంలో నడుస్తున్నట్టే!



చాలా మందికి ప్రకృతి అందాలను వీక్షించడం అంటే ఎంతో ఇష్టం. ముఖ్యంగా ఎత్తైన కొండల మధ్య గాలిలో తేలియాడుతూ, సముద్రంపై చాలా ఎత్తుల్లో ఎగురుతూ ఎంజాయ్ చేయాలని అనుకుంటారు. అలానే పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వంలో అనేక వింత, అద్భుతమైన కట్టడాలను నిర్మిస్తుంటాయి. తాజాగా ఎత్తైన ప్రదేశం నుంచి గాల్లో తేలియాడుతూ.. ప్రకృతి అందాలను చూడాలని అనుకుని వారి ఆశలకు రూపం కల్పిస్తోంది ఓ గ్లాస్ బ్రిడ్జి. కేరళలోని ఇడుక్కి జిల్లాలో ఈ గాజు వంతెనను ప్రారంభించారు. ఇప్పుడిది దేశంలోనే పొడవైన గాజు వంతెన. మరి%ా% ఈ వంతెన నిర్మాణానికి అయిన ఖర్చు, ఇతర ప్రత్యేకతల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..కేరళ రాష్ట్రంలోని ఇడుక్కి జిల్లాలో వగమాన్ ప్రాంతంలో గాజు వంతెనను నిర్మించారు. సముద్ర మట్టానికి 3600 అడుగుల ఎత్తులో నిర్మించిన ఈ వంతెన కోసం రూ.3 కోట్లు ఖర్చు చేశారు. కేరళ సర్కార్ పీపీపీ భాగస్వామ్యంతో ఈ గాజు వంతెనను నిర్మించింది. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న 35 టన్నుల స్టీల్ న ఉపయోగించారు. ఇక ఈ గాజు బ్రిడ్జిపైకి వెళ్లాలంటే.. ప్రవేశ రుసుము రూ. 500 చెల్లించాలి. దీంతో పాటు స్కై వింగ్, స్కై సైక్లింగ్, స్కై రోలర్, రాకెట్ ఇంజెక్టర్, జెయింట్ స్వింగ్ లాంటి అడ్వెంచర్ లాంటివి కూడా ఏర్పాటు చేశారు.వీటి కోసం వేరే ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాక అన్నీ కలిపి ప్రత్యేక ప్యాకేజీ కూడా ఉంది. టూరిస్ట్ లకు సరికొత్త అనుభూతిని పంచేందుకు అడ్వంచర్ టూరిజం పార్కును ప్రారంభించామని ఆ రాష్ట్ర పర్యాటక మంత్రి పి.ఎ. మహమ్మద్ రియాస్ తెలిపారు. బుధవారం ఈ వంతెనను ప్రారంభించారు. ఇక్క మరో విశేషం ఏమిటంటే.. భారత దేశంలోనే అతిపొడవైన గాజు వంతెన ఇదే. ఈ గాజు వంతెన పొడవు 40 మీటర్లు ఉండగా.. ఏకకాలంలో 15 మందిని మాత్రమే అనుమతిస్తారు.

గాజు పలకల ఆధారంగా రూపొందించిన ఈ వంతెన దారిలో నడిచి.. పచ్చని ప్రకృతి రమణీయతను, సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. అలాగే పొగ మంచుతో కప్పుకున్న కొండల అందాలు మరింత ఆకర్షణీయం. ఈ గ్లాస్ బ్రిడ్జిపై నడుస్తుంటే.. ఆకాశంలో నడుస్తున్నామన్న అనుభూతి కలుగుతుందని పర్యాటకులు చెబుతున్నారు. మరి.. ఇంకేందుకు ఆలస్యం మీరు కూడా కేరళ వెళ్లే.. ఈ అనుభూతిని ఆస్వాదించండి. మరి.. ఈ గాజు వంతెన గురించి మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# చారిత్రక, శిల్పకళా అద్భుతం రామప్ప రుద్రేశ్వరాలయం



దేవాలయంలోని నాట్యభంగిమలు. ఇంతటి ఖ్యాతి గాంచిన ఈ రామప్ప దేవాలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వపు కట్టడాల గుర్తింపు రావడానికి ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి విశేషమైనది. దానికి కేంద్ర ప్రభుత్వం సహకరించింది.

రామప్ప ఆలయానికి ప్రపంచ వారసత్వ గుర్తింపు రావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి సంవత్సరం 2015 నుండే ప్రయత్నాలు ప్రారంభించింది. ద గ్లోరియస్ కాకతీయ టెంపుల్స్ అండ్ గేట్‌వే పేరుతో ప్రతిపాదనలు పంపినారు. తత్ఫలితంగా 2019లో యునెస్కో పక్షాన ఐకోమాస్ (ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్) ప్రతినిధిగా వాసుపోశానంద్ రామప్పను సందర్శించి పరిశీలించి, కొన్ని సూచనలు చేసినారు. దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆలయం చుట్టూ బఫర్‌జోన్ ఏర్పాటుచేసింది. వాసుపోశానంద్ చేసిన సూచనల ప్రకారం భారతదేశం తరఫున 2020 సంవత్సరానికి ప్రపంచ వారసత్వ సంపదల జాబితాలో చేరడానికి రామప్ప దేవాలయం ప్రతిపాదించబడింది. 2021 జూన్‌లో రాష్ట్ర మంత్రులు, అధికారులు కేంద్ర మంత్రులను కలిసి హెూదాకు సంబంధించిన కార్యక్రమాలు తీవ్రతరం చేయాలని కోరినారు. తత్సంబంధంగా ఆలయానికి సంబంధించిన చరిత్ర, కట్టడాల విశేషాలతో కూడిన వీడియో సీడీలను, పుస్తకాలను రూపొందించి సమర్పించినారు. ఐకోమాస్ సూచించిన విధంగా రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖలలోని వారితో సమన్వయ కమిటీని రూపొందిచడమే కాదు, రామప్ప పరిసర ప్రాంతాల్లో ఉన్న రెండు ఆలయాలను రామప్ప ఆలయ పరిధిలోకి తీసుకువచ్చినారు.

యావత్ తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను ఏకీకృతం చేసి సమర్థవంతంగా పరిపాలించిన కాకతీయులు అన్నిరంగాలలో రాజ్యాన్ని అగ్రస్థానంలో నిలబెట్టినారు. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యమిచ్చి వందల, వేల చెరువులు త్రవించినారు. శైవం, వైష్ణవం, జైనం, శాక్తేయం %ా% అన్ని మతాలను ఆదరించి సర్వమత సమానత్వాన్ని పాటించినారు. దైవభక్తితో అనేక ఆలయాలను నిర్మింపచేసి, వాటికి తగిన వసతులు కలిగించి విరివిగా భూదానాలు చేసినారు. కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఆలయాలు అద్భుత శిల్పకళా నైపుణ్యంతో ఆనాటి వాస్తుశిల్పుల, శ్రామికుల పనితనం నేటికి సజీవంగా మనకు కనువిందు చేస్తున్నాయి.భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలో ఉన్న ఒక గ్రామంలో ఉన్న అద్భుత దేవాలయం ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేరి యునెస్కో గుర్తింపు పొందింది. అదే మన రామప్ప దేవాలయం. ఇది పాలంపేట గ్రామంలో ఉంది. గొప్ప వారసత్వ సంపదగా నిలిచిన ఈ ఆలయం కాకతీయ చక్రవర్తి గణపతిదేవుని కాలంలో నిర్మించబడింది. పాలంపేటలో రుద్రేశ్వరాయలంలో రేచర్ల రుద్రుడు వేయించిన శాసనం వల్ల రామప్ప ఆలయాన్ని కాకతీయ సామంత రాజైన రేచర్ల రుద్రుడు నిర్మించినట్లు తెలుస్తోంది. ఇది ఒక అద్భుతమైన, శిల్పవిన్యాస శోభితమైన, వాస్తుశాస్త్ర, సాంకేతికపరమైన విశేష నిర్మాణంగా చెప్పవచ్చు. ఈ ఆలయం గణపతిదేవుని కాలంలో నిర్మించబడింది. రుద్రమదేవి కాలంలో కూడా కొన్ని నిర్మాణాలు కొనసాగినట్లు డా. పి.వి. పరబ్రహ్మశాస్త్రి పేర్కొన్నారు. రామప్ప ఆలయానికి ఆ పేరు రావడానికి స్థానికంగా, చారిత్రకంగా అనేక కథనాలు మనకు వినిపిస్తున్నాయి. స్పష్టమైన ఆధారాలు ఏవీ లేవు. రేచర్ల రుద్రుడు నిర్మించిన ఆ ఆలయం రుద్రేశ్వరాలయంగా పిలువబడుతూ, రామప్ప దేవాలయంగా ప్రసిద్ధి చెందింది.భారతీయ శిల్పకళా చరిత్రలో కాకతీయుల శిల్పనిర్మాణశైలి ఒక ప్రత్యేక లక్షణాన్ని కలిగి ఉంది. అందులో రామప్ప ఆలయం అపురూప శిల్పకళాశోభితమై నేడు అంతర్జాతీయఖ్యాతిని పొందినది. ఈ శిల్పాలు కవుల హృదయాలను కదిలించి కవిత్వం చెప్పిస్తాయి. గాయకులు శ్రావ్యమైన పాటలు పాడే ఉత్సాహాన్నిస్తాయి. నర్తకులు ఆ నృత్యభంగిమలను అనుకరిస్తూ నాట్యం చేస్తారు. జాయపసేనాని రచించిన నృత్తరత్నావళికి ఊతమిచ్చిన మూల శిల్పాలు ఈ రామప్ప

### యునెస్కో గుర్తింపు వల్ల ప్రయోజనమేమిటి?

ఈ హెూదాతో కాకతీయుల శిల్పకళావైభవం ప్రపంచమంతా తెలిసే అవకాశం ఉంటుంది. విశ్వవ్యాప్తమైన ఈ అద్భుత కట్టడాన్ని చూడడానికి విదేశీయులు, స్వదేశీయులు చాలామంది వస్తారు. తత్ఫలితంగా సాంస్కృతికమైన మార్పులు చేర్పులు పరస్పరం జరుగుతాయి. విభిన్న సంస్కృతుల పరిచయం ఏర్పడుతుంది.

వరల్డ్ హెరిటేజ్ ఫండ్ 1977 చట్టం క్రింద ఆలయ అభివృద్ధికి నిధులు అందుతాయి. ఆలయ పరిరక్షణకు యునెస్కో ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తుంది. ప్రకృతి బీభత్సాలు ఏర్పడినప్పుడు కట్టడానికి ఏమైనా ప్రమాదం జరిగితే పునరుద్ధరించేందుకు ర్యాపిడ్ రెస్పాండ్ ఫండింగ్ కూడా లభిస్తుంది.రామప్ప ఆలయ విస్తరణ, రామప్ప చెరువు, కామేశ్వరాలయాలపై మరింత స్పష్టత వస్తుంది. ఐకోమస్ సూచనల మేరకు రామప్ప ఆలయ పరిధి మరింత విస్తృతమయ్యే అవకాశం ఉంటుంది.యునెస్కోతో పాటు రామప్ప ఆలయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు గణనీయంగా లభిస్తాయి. రవాణా, వసతి సౌకర్యాలు మెరుగవుతాయి. దానివల్ల దేశీయ, విదేశీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. రామప్పను సందర్శించినవారు చుట్టుప్రక్కల ఉన్న విశేష కట్టడాలు, ఆలయాలు, చారిత్రక సంపదను చూస్తారు. ఇది పర్యాటకరంగ అభివృద్ధికి కారణమవుతుంది. ఉపాధి అవకాశాలు కూడా చాలా ఉంటాయి.

# దేశంలోనే ఇవి అందమైన గ్రామాలు.. ఓ లుక్కేయండి





దేశంలో చాలా గ్రామాలు ఉన్నాయి. కానీ అందులో కొన్ని మాత్రమే అందమైన గ్రామాలుగా పేరుపొందాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. హిమాచల్ ప్రదేశ్‌లోని కల్ప అనేది ఓ రహస్య గ్రామం. ఇది హైవే నుంచి చూస్తే కనిపించదు. అయితే ఈ గ్రామం అందరిని ఆకర్షిస్తుంది. గ్రామం చుట్టూ చూస్తే యాపిల్ తోటలే కనిపిస్తాయి. ఇక్కడ నుంచి ఏకంగా కైలాస పర్వత మంచు శిఖరాలను సైతం చూడొచ్చు. ఇక్కడ కనిపించినట్లుగా ఆ శిఖరాలు మరోచోటు కనిపించవు.మేఘాలయలోని తూర్పు ఖాసీ హిల్స్‌లో ఉన్న మాల్లిన్నోంగ్ అనే గ్రామం అసలు ఆసియాలోనే పరిశుభ్రమైదిగా నిలిచింది. ఈ గ్రామాన్ని దేవుడి తోట అని కూడా అంటారమటే ఇది ఎంత అందమైనదో తెలుస్తుంది. అలాగే ఈ గ్రామంలో ప్లాస్టిక్ వినియోగం అనేదే ఉండదు. వెదురుతో చేసిన డస్ట్‌బిన్‌లను మాత్రమే ఇక్కడ వినియోగిస్తారు.

రాజస్థాన్‌లో ఖిమ్‌సర్ అనే గ్రామంలో చుట్టూ స్వచ్ఛమైన గాలి, ఇసుకతో కూడి ఉంటుంది. ఊరి మధ్యలో ఓ సరస్సు కనిపిస్తుంది. ఇక్కడ అందమైన చెట్లు, గుడిసెలు అందర్నీ కనువిందు చేస్తాయి. ఈ గ్రామాన్ని ఇసుక దిబ్బల గ్రామం అని కూడా పిలుస్తారు. అంతేకాదు ఇది ఓ అందమైన రిసార్ట్‌ను తలపిస్తుంది. ఇక్కడ సుమారు 300 నుంచి 400 అడుగుల ఎత్తులో ఉన్న మట్టి దిబ్బలు కనిపిస్తాయి.కేరళలోని తిరువనంతపురానికి దక్షిణ తీరాన ఉన్న పూవార్ అనే గ్రామం ప్రకృతి అందాలకు పెట్టిన పేరుగా నిలిచింది. ఇక్కడి పరిశుభ్రమైన, అందమైన బీచ్‌లు పర్యాటకులను ఎక్కువ రోజులు ఇక్కడే గడిపేలా చేస్తాయి. అక్టోబర్- ఫిబ్రవరి మధ్య కాలం ఈ గ్రామాన్ని సందర్శించేందుకు మంచి సమయం.ఒడిశాలోని చంద్రగిరి అనే గ్రామం స్వచ్ఛమైన గ్రామీణ జీవితాన్ని చవిచూసేందుకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఉన్నటువంటి జిరాంగ్ లోయ, బౌద్ధ దేవాలయాలు అందరినీ ఆకర్షిస్తాయి. అయితే ఈ గ్రామం పరిశుభ్రతకు పెట్టిన పేరుగా నిలిస్తోంది.

## ఎడిటోరియల్

# 'ఫూలే' సినిమాపై అభ్యంతరం సబబా?

మనుధర్మం కాలం చెల్లిన ఒక బూజుపట్టిన ధర్మమైతే, భారత రాజ్యాంగం ఆధునిక జీవనానికి దిక్సూచి. మనుధర్మాన్ని ప్రశంసిస్తున్న వాళ్లకి, దానిని రక్షించడానికి పూనుకుంటున్న వాళ్లకి ఇక్కడ పేర్కొన్న అంశాలు తెలుసు. కాని పదే పదే అవే విషయాలను వల్లె వేస్తున్నారు. సమాధుల నుంచి కళేబరాలను లేపాలని చూస్తున్నారు. దానికి వారికి వేరే ప్రయోజనాలు ఉండవచ్చు. అయితే ఇక్కడ సెన్సార్ బోర్డు రాజ్యాంగం ప్రాతిపదికగా ఏర్పడిన సంస్థ. రాజ్యాంగ సూత్రాలను గౌరవించాలి. కాని వాళ్లు ఒక వైపు రాజ్యాంగం, ఆధునిక చట్టాల వల్ల పదవులు పొంది, రాజ్యాంగ వ్యతిరేక భావాలను కాపాడాలని చూస్తున్నారు. దానిపైన ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీల శక్తులు గళంవిప్పాలి.భారత దేశంలో ఆధునిక సమాజంలో సామాజిక విప్లవాలకు ఆద్యుడుగా అందరి మన్ననలను అందుకుంటున్న జ్యోతిభా ఫూలే జీవితం భావితరాలకు ఆదర్శం. అటువంటి మహా మనిషిపైన నిర్మించిన చలన చిత్రం భారత ప్రభుత్వ ఆధీనంలోని సెన్సార్ బోర్డు తిరస్కరణకు గురైంది. ఆ చిత్రాన్ని ముందుగా 'యు' సర్టిఫికెట్‌తో విడుదలకు అంగీకారం తెలిపి, తర్వాత కొందరి అభ్యంతరాలతో తిరిగి దానికి అభ్యంతరం తెలిపింది సెన్సార్ బోర్డు. అందులో పేర్కొన్న అభ్యంతరాల్లో ప్రధానమైనది 'మనుధర్మం'పై విమర్శనాత్మకంగా ఉన్న వ్యాఖ్యలని సెన్సార్ బోర్డు ప్రకటించింది. సెన్సార్ బోర్డు చేసిన ఆరోపణ నిజానికి ఎటువంటి సమకాలీన సమాజానికి సరిపోదు.జ్యోతిభా ఫూలే ఆనాటి ఎందరో పండితుల కన్న, మేధావుల కన్న భిన్నంగా ఆలోచించారు. అందరూ ఆ రోజు సమాజ ప్రగతి గురించి కాక రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం పాకులాడితే ఫూలే మాత్రం సామాజిక పురోగతికి అడ్డంకిగా ఉన్న కులవివక్ష, అంటరానితనం, మూఢాచారాలకు వ్యతిరేకంగా తన కలాన్ని, గళాన్ని ఎత్తిపట్టి తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. అందులో భాగంగానే ఫూలే మనుధర్మాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

సరిగ్గా ఇది నూటయాభై ఏళ్ల క్రితం జరిగిన సత్యశోధక సంఘర్షణ. ఆ తర్వాత మరెందరో సామాజిక ఉద్యమకారులు తమ జీవితాలను ఫణంగా పెట్టి కుల వివక్షను, అంటరానితనాన్ని ప్రతిఘటించారు. అందులో భారత దేశ సామాజిక విప్లవానికి ఒక చట్టరూపం తెచ్చి రాజ్యాంగమనే ఆయుధాన్ని అందించి కుల వివక్షకు, అంటరానితనానికి చట్టపరమైన సమాధి కట్టారు. అప్పటి వరకు ప్రజలు కులాలుగా చీలిపోయి ఎవరికివారే కంచెలు నిర్మించుకుని ఉన్న వ్యవస్థను బద్దలు కొట్టి "భారత ప్రజలమైన మనం" అనే ఒక గొప్ప సమైక్య నినాదాన్ని, ఐక్యత సూత్రాన్ని పీఠికగా మార్చి రాజ్యాంగాన్ని అందించారు. భారత రాజ్యాంగం దానికదే ఒక విప్లవం. ఎందుకంటే ఎంత రక్తపాతంతో జరిగిన విప్లవమైనా చివరకు ఒక విధాన పత్రాన్ని అంటే రాజ్యాంగాన్ని రూపొందించుకోవాలి. కాని ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా ఎందరో త్యాగాలతో రాజ్యాంగాన్ని నిర్మించుకున్న ఆధునిక చరిత్ర భారతదేశం సొంతం. అందుకు నాయకత్వం వహించిన ఆనాటి అనేక మంది నాయకులు, ప్రత్యేకించి రాజ్యాంగ రచనా సంఘం చైర్మన్‌గా ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి మరువలేనిది.నిజానికి అప్పటి వరకు ఎన్నో కథలతో, పురాణాలతో, ఇతిహాసాలతో అందులో ప్రత్యేకించి మనుధర్మం ఆవరించిన మూఢాచారాలతో కూడిన సూత్రాలను తోసేసి దాని స్థానంలో భారత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం. భారత రాజ్యాంగం అప్పటి వరకు అన్ని అసమానతలను తొలగించింది. అయితే కొందరు ప్రగతి నిరోధకులు, సామాజిక విప్లవ వ్యతిరేకులు పదే పదే సమాధిలో ఉన్న మనువును తట్టి లేపుతున్నారు. ఏ మాత్రం శాస్త్రీయత, హేతుబద్ధత, నైతికత లేని మనుధర్మాన్ని పదే పదే బతికించడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే కొంతమంది మాత్రం తెలిసి, తెలియని తనంతో మన ధర్మం మనుధర్మమని అజ్ఞానంతో ఊరేగుతున్నారు. మనుధర్మం గొప్ప గ్రంథమని, అది మనిషిని సన్మార్గంలో నడపగలిగే గొప్ప విజ్ఞాన భాంఢాగారమని ఇప్పటికీ ప్రకటిస్తుండడం అటువంటి వారి హ్రస్వదృష్టికి నిదర్శనంగా చెప్పవచ్చు. అయితే ఈ రోజు సమాజం ఎంచుకోవాల్సింది ఏదో ఒకటి. అటు మనుధర్మమా? లేదా భారత రాజ్యాంగమా? రెండూ ఒక చోట, ఒక సమాజంలో మనుగడలో ఉండలేవు. అందుకే ముందుగా మనుధర్మంలో ఏమి ఉందో తెలిసుకుందాం. అన్ని విషయాలను కాక, సమాజం ప్రభావితమయ్యే కొన్ని ముఖ్యాంశాలను ఇక్కడ ప్రస్తావిస్తాను.మనుధర్మం సమాజాన్ని వర్ణాలుగా విడగొట్టింది. అంతేకాకుండా ఒక్కొక్క వర్ణం ఎటువంటి కర్తవ్యాన్ని పాటించాలో చెప్పింది. మనుధర్మంలో ఒకటవ అధ్యాయం, 31వ భాగంలో మనుషుల పుట్టుక గురించి తెలిపింది. బ్రహ్మ ముఖం నుండి బ్రాహ్మణులు, భుజాల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదాల నుండి శూద్రులు జన్మించారని స్పష్టం చేసింది. అదే విధంగా 1వ అధ్యాయం 91వ భాగం ప్రకారం, ఎటువంటి సంకోచం లేకుండా శూద్రులు మిగతా వర్ణాల వారిని శ్రద్ధతో, భక్తితో సేవించాలి.

ఇట్లా, బ్రాహ్మణులు ఎవరినీ తమ ఇంటికి భోజనాలకు పిలువరాదు. శూద్రులు ఎటువంటి చదువు, విద్యను అభ్యసించడానికి వీలు లేదు. బ్రాహ్మణులు లేని ప్రదేశం నివాస యోగ్యం కాదు. అది విధ్వంసక ప్రాంతం. ఇట్లా పదుల సంఖ్యలో కుల వివక్షను, వర్ణ విద్వేషాన్ని పెంచి పోషించే సూత్రాలున్నాయి. చివరకు మహిళల విషయంలో ఎన్నో అవరోధాలున్నాయి. చదువు నేర్చుకోవడానికి వీలులేదనే దగ్గర నుంచి వారి జీవితమే వారి స్వాధీనంలో లేని అంశంగా మనుధర్మం పేర్కొన్నది.

# సన్నరకాల వరి.. తెలంగాణ సిరి



ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్‌లో తెలంగాణలో సన్నరకాల వరిసాగు భారీ ఎత్తున విస్తరించింది. దాదాపు 40 లక్షల ఎకరాల్లో సాగు పూర్తయింది. గత యాసంగి సీజన్‌తో పోలిస్తే 15 లక్షల ఎకరాల వరకు పెరిగినట్లు చెప్పవచ్చు. దీన్ని బట్టి ఏ యాసంగి సీజన్‌లోనైనా ఇదేవిధంగా సన్నరకాల వరి భారీ ఎత్తున సాగవుతాయన్న సంకేతాలు సూచిస్తున్నాయి. ఈ విధమైన చెప్పుకోదగిన మార్పు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ప్రోత్సాహకమే ప్రధాన కారణం. క్వింటాల్‌కు రూ. 500 వంతున ప్రభుత్వం ప్రోత్సాహకం కల్పించింది. మొదట ఖరీఫ్ సీజన్‌లో దీన్ని అమలు చేశారు. యాసంగి సీజన్‌లోనూ కొనసాగించారు. నేరుగా రైతు మిత్ర పథకంగా దీన్ని అమలు చేయడం వల్లనే సత్ఫలితాలు సమకూరాయి.

ప్రజాపంపిణీ వ్యవస్థలో ఎదురవుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఈమేరకు తన విధానాన్ని మలచుకుంది. ఏటా రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయాలంటే 24 లక్షల నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకాల బియ్యం అవసరమవుతుంది. ఈ వ్యూహం సేకరణ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని చెప్పవచ్చు. అయితే ఇందుకు సంబంధించి భాగస్వాములంతా సమానంగా ఆశావాదులు కాకపోవచ్చు. అయితే కొన్ని రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు ఒకే పంటపై అతిగా ఆధారపడడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. సమగ్ర పంటల వైవిధ్య వ్యూహం అవసరమని సూచిస్తున్నారు. తోటల పెంపకంతోసహా ప్రతి పంట రకానికి ఉన్న డిమాండ్ వివరిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇప్పటికే జిల్లాల వారీగా నేల స్వభావం, వాతావరణ పరిస్థితులపై సమగ్రమైన అధ్యయనాలు జరిగాయి. అయితే ఇప్పుడు కావలసినదంతా సమన్వయ ప్రణాళిక. ఆయా నేలలకు ఏ పంట అనుకూలంగా ఉంటుందో, ఎంతవరకు వాటికి నీటి సరఫరా అవుతుందో ఆలోచించవలసిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వరి.. నీటి లభ్యతపై ఆధారపడే పంట. రాష్ట్రం మొత్తం మీద 29 లక్షల వ్యవసాయ మోటార్లు పనిచేస్తున్నాయి. అదే సమయంలో భూగర్భ జలాలు తరిగిపోతుండడం కూడా దృష్టిలో పెట్టుకోవాలి. రైతుల దృష్టిలో రాయితీలు (బోనస్) స్వాగతించాల్సిందే. కానీ ఎంతకాలం ఇలా రాయితీలు కల్పించవలసి వస్తుందో అన్నది చర్చనీయాంశమవుతోంది. ఇప్పుడు దొడ్డరకం వరి కన్నా సాగవుతున్న సన్నరకాల వరి చాలావరకు లాభదాయకమేనని త్వరగా తెలుస్తోంది. ఎకరాల దిగుబడి వారీగా రాయితీలు సహాయం అందిస్తాయి. కానీ పంటకు తగిన నీటి సరఫరా అవుతుందా లేదా అన్నది ఆలోచించడం తప్పనిసరి. పంట లాభదాయకం కావాలంటే నీటి సౌకర్యమే కీలకం. స్థానిక నేల స్వభావం, వర్షపాతం, విత్తనాల రకం, ఎరువుల వినియోగం ఇవన్నీ పంట దిగుబడికి ఆధారమవుతాయి. 2023 నాటి యాసంగిలో 67,83,358 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. దీంతో పోలిస్తే 2024 లో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీరు సమృద్ధిగా ఉన్నందున వరిసాగుకు సానుకూలత ఏర్పడింది. గత ఏడాది 75.32 లక్షల ఎకరాల్లో యాసంగి పంటలను సాగు చేయించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. అందులో 40 లక్షల ఎకరాల మేరకు సన్నరకాల వరి విస్తీర్ణం నిర్ణయమైంది. ధాన్యం సేకరణలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాలనే తెలంగాణ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని, రాష్ట్రంలోని అవసరాల దృష్టా ఖరీఫ్ సీజన్‌లో దొడ్డు రకాల వరికి బదులు సన్నవరి ధాన్యం పండించాలని రైతులకు సూచించింది.

ఆ మేరకు సన్నాలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించడంతో అధికశాతం రైతులు సన్నవరి ధాన్యం సాగువైపే మొగ్గు చూపారు. వానాకాలంలో మొత్తం 66.77 లక్షల ఎకరాల్లో వరిసాగు కాగా, అందులో 40.44 లక్షల (61 శాతం) ఎకరాల్లో సన్నాలు సాగయ్యాయి. ఈ నేపథ్యంలో యాసంగిలో 54.83 లక్షల ఎకరాల వరిసాగు విస్తీర్ణానికి గాను, 40 లక్షల ఎకరాల్లో సన్నాలు సాగు కావడం గమనార్హం. 2023 వానాకాం సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 33 రకాల సన్నధాన్యాలను ప్రకటించింది. తెలంగాణ సోనా, బిపిటి, హెచ్ఎంటి వంటి సన్నరకాలను పెద్ద ఎత్తు సాగు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను కోరడం ఫలితాలను అందించింది. ఇప్పుడు ప్రభుత్వం రేషన్ కార్డులపై సన్నబియ్యం సరఫరా చేస్తుండటం మంచి స్పందన వస్తోంది. ఇది వరకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం మాత్రమే ఇచ్చేవారు.లబ్ధిదారులు చాలా మంది దొడ్డు బియ్యం తీసుకోవడానికి వెనుకాడేవారు. చాలా వరకు ఈ దొడ్డు బియ్యం పక్కదారి పట్టేది. బహిరంగ మార్కెట్‌లో లబ్ధిదారులు సన్నబియ్యం కొనుగోలు చేయాలంటే అధిక ధర పలికేది. నెలకు సగటున ఒక కుటుంబానికి రూ.1000 నుంచి రూ.1200 వరకు బియ్యానికే ఖర్చు పెట్టవలసి వచ్చేది. ఇప్పుడు రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇస్తుండటంతో ప్రతి వారూ దీన్ని తీసుకోడానికి ముందుకు వస్తున్నారు. ఇది వరకు రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు, 2.80 కోట్ల మంది లబ్ధిదారులు ఉండేవారు. అదనంగా కార్డులు లేని 30 లక్షల మందిని కలుపుకుని మొత్తం 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం అందేలా ప్రభుత్వం చొరవ తీసుకుంది. అన్నయోజన పథకానికి కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి బియ్యం పథకానికి రూ. 10,655 కోట్లు ఖర్చవుతుండగా, సన్నబియ్యం సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 2858 కోట్లు ఖర్చుచేయడం ఎంతైనా ముదావహం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మక పథకంగా ప్రజలను ఆకట్టుకుంటుందనడంలో అతిశయోక్తి లేదు.

# కృత్రిమ మేధ అద్భుతమా, అనర్థమా?




కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎఐ) అనే పదం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా చర్చింపబడుతూ విశ్వవ్యాప్త అంశంగా మారింది. ఫోన్‌ని ముఖగుర్తింపుతో అన్‌లాక్ చేసిన క్షణం నుండి ఇష్టమైన వివిధ రకాల స్ట్రీమింగ్ సర్వీసెస్‌పై వ్యక్తిగతమైన సిఫార్సులను చేసే వరకు కృత్రిమ మేధస్సు నిశ్శబ్దంగా తెరవెనుక పనిచేస్తుంది. ఇది మానవ మేధస్సును అనుకరించే, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగిన సాంకేతిక వ్యవస్థ. కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ప్రాక్టికల్ ఆటోమేషన్ వంటి వివిధ సాంకేతిక విభాగాలను కలిగి ఉంటుంది. కృత్రిమ మేధస్సు అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. అయితే, మానవ ప్రగతికి దీని ప్రయోజనాలు చాలానే ఉన్నప్పటికీ, దీనిని దుర్వినియోగపరచడం వల్ల మానవ మనుగడకి చాలా అనర్థాలే ఉన్నాయనేది చాలామంది విశ్లేషకుల వాదన.అందుకే, కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనే ప్రశ్నపై సమగ్రంగా చర్చించుకోవడం అవసరం. అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచాన్ని అబ్బురపరుస్తూ మానవ సమాజాన్ని శాసిస్తున్న కృత్రిమ మేధస్సు వివిధ రంగాలలో సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చి అనేక ప్రయోజనాలను సమాజానికి చేకూరుస్తుంది. ఎఐ ద్వారా పరిశ్రమల్లో మానవీయ జోక్యం లేకుండానే పనులు జరిగిపోతున్నాయి.తయారీ, లాజిస్టిక్స్, డేటా ఎనలిసిస్ వంటి రంగాల్లో ఆటోమేషన్ వేగాన్ని పెంచుతోంది. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాల్లో చిప్ డిజైన్, ప్రోగ్రామింగ్ సిస్టమ్స్‌ను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. ఎఐ ఆధారిత రోగ నిర్ధారణ వ్యవస్థలు (ఎఐ డయాగ్నోస్టిక్స్) అధిక నాణ్యతతో, తక్కువ సమయంలో వ్యాధులను గుర్తిస్తున్నాయి. కృత్రిమ అవయవాలు (ఆర్టిఫీషియల్ ఆర్గాన్స్) అభివృద్ధి అవుతున్నాయి. స్మార్ట్ వైద్యసహాయ సిస్టమ్స్, రోబోటిక్ సర్జరీలు, ఎఐ -ఆధారిత డ్రగ్ డిస్కవరీ వల్ల చికిత్స మరింత ప్రభావవంతంగా మారింది. ఎఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన విద్యా విధానాలు (పెర్సనలైజ్డ్ లెర్నింగ్) విద్యార్థుల విద్యను మెరుగుపరుస్తున్నాయి. బహుభాషా అనువాద సాధనాలు (లాంగ్వేజ్ ట్రాన్స్లేషన్ టూల్స్) విద్యను అందరికీ సులభతరం చేస్తున్నాయి.

వర్చువల్ టీచర్లు, చాట్‌బాట్ లెర్నింగ్ అసిస్టెంట్లు విద్యార్థులకు సహాయంగా ఉంటున్నాయి. ఎఐ ఆధారిత మార్కెట్ విశ్లేషణలు వ్యాపార నిర్ణయాలను మెరుగుపరుస్తున్నాయి. ఫ్రాడ్ డిటెక్షన్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో మోసాలను తగ్గిస్తోంది. కస్టమర్ సపోర్ట్‌లో చాట్‌బాట్లు, వాయిస్ అసిస్టెంట్లు మెరుగైన సేవలను అందిస్తున్నాయి. ఎఐ ఆధారిత స్వయంచాలక వాహనాలు (అటానమస్ వెహికల్స్) రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నాయి. డెలివరీ డ్రోన్లు, ఆటోమేటెడ్ లాజిస్టిక్స్ ద్వారా సరుకు రవాణా వేగవంతంగా మారింది. స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గుతున్నాయి. రహదారి భద్రత పెంపు తదితర రంగాల్లో ఎఐ సహకరిస్తోంది. గేమింగ్, కంటెంట్ సజెస్టషన్ సిస్టమ్స్ వంటి వేదికల్లో ఎఐ వినియోగం విపరీతంగా పెరిగింది. ప్రస్తుత సమయంలో అత్యంత ఆధునిక సాంకేతిక విలువలతో, వ్యయంతో నిర్మిస్తున్న భారీ సినిమాలలో కృత్రిమ మేధస్సును విరివిగా వాడుతున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు అనేది ఒక కీలకమైన సాంకేతిక పరిజ్ఞానంగా మారింది.ఇది మన దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంలో, పరిశ్రమల వృద్ధిలో, ఆరోగ్య సంరక్షణ, విద్య, రవాణా మొదలైన అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. అయితే, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సాంకేతికతను దుర్వినియోగం చేయడం వలన కొన్ని అనర్థాలను కూడా మానవ సమాజం ఎదుర్కొనవలసి వస్తుంది. ఎఐ వల్ల మానవులకు పని అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఆటోమేషన్ వల్ల అనేక ఉద్యోగాలు క్రమంగా అంతరించిపోతున్నాయి. ముఖ్యంగా కస్టమర్ సపోర్ట్, మాన్యుఫ్యాక్చరింగ్, డ్రైవింగ్ రంగాల్లో పని చేస్తున్నవారికి ఇది ముప్పుగా మారింది. ఎఐ ఆధారిత సర్వైలెన్స్ సిస్టమ్స్ వ్యక్తిగత గోప్యతను ప్రమాదంలో పడేస్తున్నాయి. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా తప్పుడు వీడియోలు, ఫేక్ న్యూస్ సృష్టించడం సాధ్యమవుతోంది. హ్యాకింగ్, సైబర్ మోసాలకు ఎఐ వాడబడే అవకాశముంది. ఎఐ అనేక రంగాల్లో పూర్తిగా ఆధిపత్యం చెలాయిస్తే, మానవ నియంత్రణ తగ్గిపోతుంది.ఎఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు (అటానమస్ వెపన్స్) భవిష్యత్తులో మానవాళికి ముప్పుగా మారవచ్చు. ఎఐ తీసుకునే నిర్ణయాలు ఎల్లప్పుడూ నైతికంగా సరైనవిగా ఉండవు. ఎఐ డేటాను తప్పుగా ఉపయోగించుకుంటే, అన్యాయ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎఐ ఆధారిత నియామక ప్రక్రియల్లో (హై రింగ్ సిస్టమ్స్) వివక్షత కనిపించవచ్చు. మనుషులు ప్రతి చిన్న విషయానికి కృత్రిమ మేధస్సుపై ఆధారపడుతూ ఉంటే తమ ఆలోచన శక్తిని క్రమక్రమంగా కోల్పోతారు. తద్వారా మనుషుల్లోని అద్భుతమైన సృజనాత్మక శక్తి క్రమక్రమంగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఎఐ ఆధారిత రోబోట్లు, వర్చువల్ అసిస్టెంట్స్ వల్ల మానవ సంబంధాలు దెబ్బతిని మనిషి ఒంటరిగా మిగిలిపోయి తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఏఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు, మోసపూరిత టెక్నాలజీ మానవ సమాజానికి ముప్పుగా మారవచ్చు. కృత్రిమ మేధస్సు అనేది మనిషి సృజించిన ఒక గొప్ప సాంకేతిక అద్భుతం.కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనేది దాని ఉపయోగం, ప్రయోజనాలు, పరిమితులను మనం ఎలా నిర్వహిస్తామనే దానిపై ఆధారపడి ఉంటుంది. దీనిని సరైన మార్గంలో ఉపయోగించుకుంటే, మానవుని జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అద్భుత సాధనంగా మారుతుంది. కానీ, ఈ ఎఐను ఉపయోగించడంలో నిర్దిష్టమైన నియంత్రణ లేకపోయినా, నైతిక మార్గదర్శక సూత్రాలను పాటించకపోయినా, చట్టపరమైన వ్యవస్థల ఆధీనంలో లేకపోయినా, సాంకేతిక అద్భుతంగా కొనియాడబడుతున్న ఈ కృత్రిమ మేధస్సు మానవ సమాజానికి ప్రమాదకరమైన అనర్థంగా మారే అవకాశం పుష్కలంగా ఉంది. అందువల్ల, ఈ సాంకేతిక అద్భుతాన్ని అభివృద్ధి పరిచే దశలోనే సరైన నైతిక మార్గదర్శకాలను అనుసరించేలా, మానవ నియంత్రణ విధానాలను పాటించేలా, చట్టాల పరిమితులకు లోబడి పని చేసేలా దాని సాంకేతిక వ్యవస్థను సృజించాలి. సరైన నిబంధనలను, నైతిక మార్గదర్శక సూత్రాలను, మానవత్వ విలువలను, చట్టపరమైన పరిమితులను పాటిస్తే కృత్రిమ మేధస్సు నిజంగా ఓ అద్భుతమే. పాటించకపోతే సమాజానికి ఓ అనర్థమే.

# జీటీ గెలుపు జోరు.. గిల్, సుదర్శన్ విజృంభణ
















కోల్‌కతా: ఐపీఎల్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతున్నది. ఒక మ్యాచ్ గెలుస్తూ, మరో మ్యాచ్‌లో ఓడుతున్న కోల్‌కతా మళ్లీ అదే పంథాను అనుసరించింది. సొంత ఇలాఖాలో కోల్‌కతాకు మరోమారు చుక్కెదురైంది. సోమవారం ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన పోరులో గుజరాత్ టైటాన్స్(జీటీ) 39 పరుగుల తేడాతో కోల్‌కతాపై ఘన విజయం సాధించింది. తొలుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 90, 10ఫోర్లు, 3సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీకి తోడు సాయి సుదర్శన్(36 బంతుల్లో 52, 6ఫోర్లు, సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 20 ఓవర్లలో 198/3 స్కోరు చేసింది. వీరిద్దరు తొలి వికెట్‌కు 114 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అరోరా, రానా, రస్సెల్ ఒక్కో వికెట్ తీశారు. లక్ష్యఛేదనలో కోల్‌కతా 20 ఓవర్లలో 159/8 స్కోరు చేసింది. కెప్టెన్ రహానే(50) అర్ధసెంచరీ మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్ రెండేసి వికెట్లతో కోల్‌కతా పతనంలో కీలకమయ్యారు. గిల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

గిల్, సుదర్శన్ ధనాధన్:

టాస్ గెలిచిన కోల్‌కతా కెప్టెన్ రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. తాను తీసుకున్న నిర్ణయం తప్పని తెలుసుకోవడానికి రహానేకు పెద్దగా సమయం పట్టలేదు. బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తున్న పిచ్‌పై గుజరాత్ ఓపెనర్లు గిల్, సుదర్శన్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. కోల్‌కతా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఈ ద్వయం బౌండరీలతో విజృంభించారు. ఆరోరా మూడో ఓవర్‌లో సుదర్శన్ రెండు ఫోర్లతో చెలరేగగా, మరోవైపు తానేం తక్కువ కాదన్నట్లు గిల్ కూడా చెలరేగాడు.రానాను లక్ష్యంగా చేసుకుంటూ ఐదో ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపు తీసుకొచ్చాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి గుజరాత్ వికెట్ కోల్పోకుండా 45 పరుగులు చేసింది. ఎక్కడా జోరు తగ్గించని గిల్..అలీ వేసిన 7వ ఓవర్‌లో వరుసగా 6,4, 4 బాదడంతో 17 పరుగులు వచ్చి చేరాయి. బౌలింగ్ మార్పుగా వచ్చిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని గిల్, సుదర్శన్ విడిచిపెట్టలేదు. ఈ క్రమంలో ఇద్దరు పోటాపోటీగా పరుగులు సాధించే ప్రయత్నం చేశారు.బంతి తేడాతో గిల్, సుదర్శన్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నారు. ఇన్నింగ్స్ దూసుకెళుతున్న తరుణంలో సుదర్శన్‌ను రస్సెల్ ఔట్ చేసి కోల్‌కతాకు బ్రేక్ ఇచ్చాడు. దీంతో తొలి వికెట్‌కు 114 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌నకు బ్రేక్‌పడింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన బట్లర్(41 నాటౌట్)..గిల్‌కు జతకలిశాడు. బట్లర్‌ను అండగా చేసుకుంటూ గిల్ మరింత చెలరేగాడు. దీంతో గుజరాత్ ఇన్నింగ్స్ ఊపందుకుంది. 18వ ఓవర్‌లో గిల్ ఔట్ కావడం, ఆ వెంటనే రాహుల్ తెవాటియా(0)కూడా పెవిలియన్ చేరారు. ఆఖర్లో బట్లర్, షారుఖ్‌ఖాన్(11 నాటౌట్) బ్యాట్లు ఝులిపించడంలో విఫలం కావడంతో ఆఖరి 5 ఓవర్లలో గుజరాత్ 59 పరుగులకే పరిమితమైంది.

నిర్దేశిత లక్ష్యఛేదనలో కోల్‌కతా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న వికెట్‌కీపర్, బ్యాటర్ గుర్బాజ్( 1) ఘోరంగా విఫలం కాగా, నరైన్ (17), వెంకటేశ్ (14), రింకూసింగ్ (17), రస్సెల్ (21), రమణ్‌దీప్‌సింగ్(1), అలీ(0) తీవ్రంగా నిరాశపరిచారు. చెత్త షాట్లకు పోయిన కోల్‌కతా బ్యాటర్లు మూ ల్యం చెల్లించుకున్నారు. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు పెవిలియన్‌కు క్యూ కట్టడంతో సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరుగుతూ పోయింది. ఇదే అదనుగా గుజరాత్ బౌలర్లు ఒత్తిడి పెంచడంతో కోల్‌కతా బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. ఆఖర్లో రఘువంశీ(27 నాటౌట్) ఒంటరి పోరాటం జట్టును గెలిపించలేకపోయింది.

సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లలో 198/3(గిల్ 90, సుదర్శన్ 52, రస్సెల్ 1/13, అరోరా 1/44), కోల్‌కతా: 20 ఓవర్లలో 159/8(రహానే 55, రఘువంశీ 27 నాటౌ, ప్రసిద్ధ్ 2/25, రషీద్ 2/25)






## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 8 | 6 | 2 | 12 | 1.10 |
| ఢిల్లీ | 7 | 5 | 2 | 10 | 0.58 |
| బెంగళూరు | 8 | 5 | 3 | 10 | 0.47 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 | 0.17 |
| లక్నో | 8 | 5 | 3 | 10 | 0.08 |
| ముంబై | 8 | 4 | 4 | 8 | 0.48 |
| కోల్‌కతా | 8 | 3 | 5 | 6 | 0.21 |
| రాజస్థాన్ | 8 | 2 | 6 | 4 | -0.63 |
| హైదరాబాద్ | 7 | 2 | 5 | 4 | -1.21 |
| చెన్నై | 8 | 2 | 6 | 4 | -1.39 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

సత్యమేవ జయతే



# భారత్‌తో పెట్టుకుంటే అట్లుంటాది..

# ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులు.. ఇకపై అక్కడ కూడా..

భారత్ రేంజ్ మారిపోయింది.. ఒకప్పుడు పరిస్థితి వేరు.. ఇప్పుడు పరిస్థితి వేరు.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అంతర్జాతీయంగా భారత ఖ్యాతి మరింత పెరిగింది.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో అన్ని రంగాలు మరింత వృద్ధిలోకి వస్తున్నాయి.. ముఖ్యంగా రక్షణ రంగం మరింత పుంజుకుంది.. ఒకప్పుడు క్షిపణులు, ఆయుధాలను, రక్షణ రంగానికి సంబంధించిన పలు పరికరాలను దిగుమతి చేసుకున్న భారత్ .. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.%భారత్ రేంజ్ మారిపోయింది.. ఒకప్పుడు పరిస్థితి వేరు.. ఇప్పుడు పరిస్థితి వేరు.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అంతర్జాతీయంగా భారత ఖ్యాతి మరింత పెరిగింది.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో అన్ని రంగాలు మరింత వృద్ధిలోకి వస్తున్నాయి.. ముఖ్యంగా రక్షణ రంగం మరింత పుంజుకుంది.. ఒకప్పుడు క్షిపణులు, ఆయుధాలను, రక్షణ రంగానికి సంబంధించిన పలు పరికరాలను దిగుమతి చేసుకున్న భారత్ .. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. ప్రధాని మోదీ ఆత్మనిర్భర్ భారత్ నినాదంతో అన్ని రంగాలు మరింత వృద్ధిలోకి చేర్చడంతోపాటు శత్రు దేశాలను తలదన్నేలా సాంకేతికతను మెరుగుపర్చుకుంది.. పొరుగున ఉన్న చైనా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ కుట్రలు, కుయుక్తులను చిత్తుచేసేలా నిర్ణయాలను తీసుకుంటూ భారత్ పలు దేశాలకు ఆసరాగా నిలుస్తోంది.. ని అనునిత్యం చైనా నుంచి దాడులను ఎదుర్కొంటున్న ఫిలిప్పీన్స్ కు భారత్ అండగా నిలిచింది.. భారత బ్రహ్మాస్త్రం బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూజ్ మిస్సైల్‌ను రెండో బ్యాచ్ ను ఫిలిప్పీన్స్‌కు అప్పగించింది. భారత్–రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణి వ్యవస్థలను ఫిలిప్పిన్స్ మెరైన్ కార్పొరేషన్‌కు అప్పగించింది. బ్రహ్మోస్ క్షిపణులకోసం భారత్, ఫిలిప్పిన్స్ మధ్య 2022జనవరిలో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. ఈ డీల్‌లో భాగంగా 3 ఎక్స్‌పోర్ట్ వేరియంట్ల బ్రహ్మోస్ మిస్సైల్ వెపన్ సిస్టమ్‌లను అందజేయనుంది. ఒక్కో సిస్టమ్‌లో రెండు మిస్సైల్ లాంఛర్లతో పాటు ఓ రాడార్, ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటాయి. ఈ మిస్సైల్ లాంఛర్ల నుంచి కేవలం పది సెకన్ల వ్యవధిలోనే రెండు మిస్సైళ్లను ప్రయోగించొచ్చు.. అంతేకాకుండా శత్రు దాడులను సులువుగా ఎదుర్కోవచ్చు.భారతదేశ రక్షణ ఎగుమతులకు ఒక ముఖ్యమైన మైలురాయిగా.. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి వ్యవస్థల రెండవ బ్యాచ్ ను ఫిలిప్పీన్స్‌కు పంపించారు. ఇది ప్రపంచ రక్షణ మార్కెట్‌లో భారతదేశం పాత్రను మరింత పటిష్టం చేస్తుంది. ఏప్రిల్ 2024లో మొదటి బ్యాచ్ డెలివరీ తర్వాత జరిగే ఈ ఒప్పందం, ముఖ్యంగా ఇండో–పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న భద్రతా సమస్యల మధ్య, దాని రక్షణ సామర్థ్యాలు, ఎగుమతులను బలోపేతం చేయడానికి భారతదేశం విస్తృత వ్యూహంలో భాగంగా మారనుంది.జనవరి 2022లో భారతదేశంతో ఒప్పందంపై సంతకం చేసిన ఫిలిప్పీన్స్ మొత్తం మూడు బ్రహ్మోస్ క్షిపణి బ్యాటరీలను అందుకోనుంది. 290 కిలోమీటర్ల పరిధి, 2.8 మాక్ వేగం (సుమారు 3,400 కిమీ/గం, ధ్వని వేగం కంటే మూడు రెట్లు) కలిగిన బ్రహ్మోస్ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా అత్యంత అధునాతన క్రూయిజ్ క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ వ్యవస్థలు బహుముఖ ప్రజ్ఞ కలిగి ఉంటాయి.. జలాంతర్గాములు, ఓడలు, విమానాలు లేదా భూమి నుండి ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంటాయి.. దక్షిణ చైనా సముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఫిలిప్పీన్స్‌కు మెరుగైన భద్రతను అందిస్తాయి.రెండవ బ్రహ్మోస్ బ్యాచ్ డెలివరీ రెండు దేశాల మధ్య %వి%375 మిలియన్ల ఒప్పందంలో మరో అడుగు ముందుకు వేస్తుంది.. మొదటి బ్యాటరీ భారత వైమానిక దళ రవాణా విమానం ద్వారా పంపిణీ చేయబడింది. ఈసారి, ఈ వ్యవస్థను సముద్రం ద్వారా రవాణా చేశారు.. ఇది రక్షణ ఎగుమతులలో భారతదేశం పెరుగుతున్న లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. "మొదటి బ్యాటరీని ఏప్రిల్ 2024లో పౌర విమాన సంస్థల మద్దతుతో %×ూఖీ% విమానంలో పంపారు. భారీ భారాన్ని మోసుకెళ్ళే సుదూర విమానం ఫిలిప్పీన్స్ పశ్చిమ ప్రాంతాలకు చేరుకోవడానికి ముందు ఆరు గంటల పాటు ఆగకుండా ప్రయాణించింది."భారతదేశం ప్రయత్నాలు ఫిలిప్పీన్స్ సైనిక సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి కూడా విస్తరించాయి. ఫిబ్రవరి 2023లో, 21 మంది ఫిలిప్పీన్స్ నేవీ అధికారులు క్షిపణి వ్యవస్థల నిర్వహణ.. నిర్వహణపై శిక్షణ పొందారు, అధునాతన సాంకేతికతను సమర్థవంతంగా




నిర్వహించడానికి, అమలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలను వారికి అందించారు.భారతదేశ రక్షణ ఎగుమతులు దాని విస్తృత 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు కీలకమైన స్తంభం.. ఇది సైనిక ఉత్పత్తిలో దేశం స్వావలంబనను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రంగానికి ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించారు.. "ఈ సంవత్సరం, రక్షణ ఉత్పత్తి రూ. 1.60 లక్షల కోట్లు దాటాలి, అయితే 2029 నాటికి రూ. 3 లక్షల కోట్ల విలువైన రక్షణ పరికరాలను ఉత్పత్తి చేయడమే మా లక్ష్యం" అని అన్నారు. భారతదేశ రక్షణ ఉత్పత్తి విలువ ఇప్పటికే 2014లో రూ. 40,000 కోట్ల నుండి రూ. 1.27 లక్షల కోట్లకు పెరిగింది.. ఇది ఈ రంగం యొక్క వేగవంతమైన విస్తరణను ప్రదర్శిస్తుంది.బ్రహ్మోస్ వ్యవస్థ భారతదేశం, రష్యా మధ్య సహకారం.. ఇది క్రమంగా స్వదేశీకరణ చెందుతోంది.. దాని భాగాలలో 83% ఇప్పుడు భారతదేశం నుండి తీసుకోబడుతున్నాయి. విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం.. దేశీయ అవసరాలు, ప్రపంచ మార్కెట్లు రెండింటినీ తీర్చగల స్వయం నిరంతర రక్షణ పరిశ్రమను నిర్మించడం అనే భారతదేశం విస్తృత లక్ష్యంలో ఈ స్వదేశీకరణ భాగం కానుంది.ఫిలిప్పీన్స్ ఒప్పందం బ్రహ్మోస్ ఎగుమతుల కోసం జరుగుతున్న అనేక చర్చలలో ఒకటి మాత్రమే. భారతదేశం ప్రస్తుతం ఇండోనేషియా, వియత్నాంతో ముందస్తు చర్చలు జరుపుతోంది.. రెండూ తమ తీరప్రాంత రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఆసక్తిగా ఉన్నాయి. బ్రహ్మోస్ వ్యవస్థ ఈ దేశాల రక్షణ వ్యూహాలకు వెన్నెముకగా నిలుస్తుందని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో చైనా పెరుగుతున్న సముద్ర ఉనికికి వ్యతిరేకంగా రక్షణ కల్పించడంలో ఇది సహాయపడుతుందని వర్గాలు సూచిస్తున్నాయి.

యుఎఇ, సౌదీ అరేబియా వంటి దేశాలు కూడా బ్రహ్మోస్‌ను సేకరించే అవకాశాన్ని అన్వేషిస్తున్నాయి.. ఇది భారతదేశం అత్యాధునిక క్షిపణి సాంకేతికతపై ఆసక్తిని పెంచుతుంది. బ్రహ్మోస్ క్షిపణి ప్రపంచ రక్షణ సాంకేతిక పరిజ్ఞానంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది మరియు దాని ఆకర్షణ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తూనే ఉంది. దాని అసమానమైన వేగం, పరిధి, బహుముఖ ప్రజ్ఞ దీనిని సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ గతిశీలతతో గుర్తించబడిన యుగంలో అత్యంత కోరుకునే ఆస్తిగా చేస్తాయి. ఇండో–పసిఫిక్‌లో ఉద్రిక్తతలు పెరుగుతున్న కొద్దీ, ఉద్భవిస్తున్న ముప్పులను ఎదుర్కోగల అధునాతన రక్షణ వ్యవస్థల కోసం దేశాలు భారతదేశం వైపు మొగ్గు చూపుతున్నాయి.

భారతదేశం యొక్క పెరుగుతున్న రక్షణ ఎగుమతులు, రక్షణ తయారీలో దాని పెరుగుతున్న సామర్థ్యంతో కలిసి, ప్రపంచ ఆయుధ మార్కెట్ భవిష్యత్తును రూపొందిస్తున్నాయి. బ్రహ్మోస్ క్షిపణి ఇప్పుడు అనేక దేశాల దృష్టిని ఆకర్షిస్తున్నందున, భారతదేశం ప్రపంచ రక్షణ సరఫరా గొలుసులో కీలక పాత్ర పోషిస్తోంది.

# బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత ఎవరు?

కొత్త లొల్లి.. హరీష్‌కు దక్కుతుందా? కేటీఆర్‌కు ఇస్తారా? మూడో నాయకుడు ముందుకొస్తారా?

సాధారణంగా అధికార పార్టీలో పదవుల కోసం పోటీ ఉంటుంది. ఒక్కోసారి కుమ్ములాటలు కూడా జరుగుతుంటాయి. కానీ, ఇక్కడ ప్రతిపక్ష పార్టీలో కీలకమైన పదవి కోసం పోటీ ఏర్పడటం.. సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మూడింట్లో రెండు ఆల్రెడీ ఫిక్సయిపోగా... మిగిలిన ఒక్క పోస్టు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ ఏర్పడింది? ఇంతకీ ఏంటా పదవి? ఎందుకా సస్పెన్స్?%సాధారణంగా అధికార పార్టీలో పదవుల కోసం పోటీ ఉంటుంది. ఒక్కోసారి కుమ్ములాటలు కూడా జరుగుతుంటాయి. కానీ, ఇక్కడ ప్రతిపక్ష పార్టీలో కీలకమైన పదవి కోసం పోటీ ఏర్పడటం.. సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మూడింట్లో రెండు ఆల్రెడీ ఫిక్సయిపోగా%ొ% మిగిలిన ఒక్క పోస్టు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ ఏర్పడింది? ఇంతకీ ఏంటా పదవి? ఎందుకా సస్పెన్స్? తెలుసుకుందాం.తెలంగాణలో ఎన్నికల ఫలితాల తర్వాత ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్.. అసెంబ్లీలో తమ నాయకుడు ఎవరనే విషయాన్ని ఈజీగానే తేల్చేసింది. గులాబీదళానికి సభలో నాయకుడిగా, ప్రతిపక్షనేతగా కేసీఆరే ఉంటారని ప్రకటించింది. అయితే, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత ఎవరన్నదే ఇప్పటికీ తేలలేదు. అసలే, ప్రతిపక్ష పార్టీకి దక్కేది చాలా తక్కువ పదవులు. అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ రీడర్.. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్.. పదవులు ప్రతిపక్షానికి ఉంటాయి. శాసనమండలిలో కూడా ప్రతిపక్ష నేత, పార్టీ ఉపనేత పదవులు ఉంటాయి. అయితే, ఇప్పటికే అసెంబ్లీలో బీఆర్ఎస్ నాయకుడిగా కేసీఆర్ ఉన్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవిని.. కండువా మార్చిన అరికెపూడి గాంధీకి ఇచ్చేశారు. దీంతో, ఇప్పుడు మిగిలింది బీఆర్ఎస్ఎల్పీ ఉప నాయకుడి పదవి. అది ఎవరికి ఇస్తారనేదే.. అటు పార్టీవర్గాల్లోనూ, ఇటు రాజకీయవర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.అసెంబ్లీకి కేసీఆర్ ఎలాగూ రెగ్యులర్‌గా రావడం లేదు కాబట్టి.. ఆయనలేనప్పుడు ఆ బాధ్యతలను, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తీసుకోవచ్చు. అప్పుడు, బీఆర్ఎస్ తరపున అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎక్కువ సమయం కూడా దొరుకుతుంది. దీంతోపాటు ప్రోటోకాల్ కూడా.. బీఆర్ఎస్ఎల్పీ నాయకుడి తరహాలోనే ఉంటుంది. అంతేకాదు, రెండు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టులను నియమించుకునే అవకాశం కూడా ఉంటుంది. అందుకే, తమ పార్టీ తరపున ఇద్దరు డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమిస్తామంటూ.. గత బడ్జెట్ సమావేశాల్లోనే కేసీఆర్ చెప్పారు. దీంతో, ఆ పదవులు ఎవరికి దక్కొచ్చనే విషయంలో ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.పార్టీలో నెంబర్ టుగా ఉన్న ఇద్దరు నేతల్లో ఒకరికి.. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టు దక్కుతుందనే చర్చ జరిగింది. మరో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టు.. కడియం శ్రీహరికి ఇస్తారనే ముచ్చట అప్పట్లో వినిపించింది. అయితే అనూహ్యంగా ఆయన పార్టీ మారడంతో.. ఉపనేత నియామకం అక్కడే ఆగిపోయింది. ఈలోపే, అసెంబ్లీలో విప్‌గా ఎమ్మెల్యే వివేకానంద గౌడ్‌ను.. కౌన్సిల్‌లో విప్‌గా సత్యవతి రాథోడ్‌ని నియమించారు కేసీఆర్. కానీ ఇప్పటివరకూ అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నియామకాలు మాత్రం జరపలేదు.ఈ రెండు పదవుల్లో ఒకటి కేటీఆర్, మరొకటి హరీష్‌కు ఇవ్వొచ్చన్న చర్చ మొదలైంది. కానీ, అలా చేస్తే కుటుంబ పెత్తనం అనే ఆరోపణలు రావచ్చని కేసీఆర్ భావించినట్టు తెలుస్తోంది. ఈ ఇద్దరు అగ్రనేతల మధ్య పోటీ తీవ్రంగా



ఉండటంతో.. ఏడాదిన్నర గడుస్తుననప్పటికీ అధినేత నిర్ణయం తీసుకోలేకపోతున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్, హరీష్‌లలో ఎవరికైనా ఒక డిప్యూటీ పోస్టు ఇచ్చి%ొ% తలసాని, సబితారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలలో ఒకరికి.. మరో డిప్యూటీ పోస్టు ఇచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. కౌన్సిల్లో అపోజిషన్ లీడర్‌గా మధుసూదనాచారి, డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్.. ఇద్దరు బీసీనేతలే ఉన్నారు. అక్కడ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టుని ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించాలనే డిమాండ్ కూడా ఉంది. మొత్తానికి, బీఆర్ఎస్‌లో కీలకమైన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టుకోసం ఇద్దరు అగ్ర నేతల్లో .. బయట కనిపించని పోటీ ఉందనేది మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. దీన్ని అధినేత ఎలా హ్యాండిల్ చేస్తారో చూడాలి మరి..!

# ఆ సంవత్సరంలో తులం బంగారం ధర కేవలం వంద రూపాయలే..

పది గ్రాముల బంగారం అక్షరాలా లక్ష రూపాయలను తాకిన సందర్భంలో.. బంగారం ధర మైలు రాళ్లను కూడా ఓసారి చెప్పుకోవాలి. 1959లో మొదటిసారి వంద రూపాయల మార్క్‌ను తాకింది కనకం. ఆ తరువాత.. 1979లో మొదటిసారి వెయ్యి రూపాయల మార్క్‌ను టచ్ చేసింది. ఇక 2007లో ఫస్ట్‌టైమ్.. 10వేల రూపాయల గరిష్ట స్థాయిని చూసింది. 2011 ఆగస్టులో బంగారం ధర మొదటిసారిగా 25వేల మార్కును టచ్ చేసింది. 2020 జూలైలో అదే 10 గ్రాముల బంగారం ధర 50వేలు దాటింది. ఈ ఏడాది జనవరిలో 10 గ్రాముల పసిడి ధర 78వేల రూపాయలు. ఇవాళ 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి లక్ష రూపాయలను టాచ్ చేసింది. అంటే.. మూడంటే మూడే నెలల్లో లక్ష రూపాయలను తాకింది.

1959 నాటి బంగారు బిల్లు వైరల్ అవుతోంది. అప్పట్లో ఓ వ్యక్తి తులం బంగారం ధర కేవలం రూ.113కే కోనుగోలు చేసినట్లు ఈ బిల్లు ద్వారా తెలుస్తోంది. అంటే ఒక గ్రాము బంగారం ధర దాదాపు రూ.10 మాత్రమే. ఇది మహారాష్ట్రకు చెందిన ఒక స్వర్ణకారుడికి చెందినదని చెబుతారు. నేఇవి కూడా చదవండి%+శీశ్రీస దీఅశ్రీశ్రీ% ప్రస్తుతం బంగారం పరుగులుకు కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంపే.




ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు వేస్తామని ప్రమాణస్వీకారానికి ముందే ట్రంప్ హెచ్చరించడమే గోల్డ్ రేట్ పెరగడానికి కారణం. ఆ భయంతో స్టాక్‌మార్కెట్లలోనూ అలజడి మొదలైంది. షేర్ మార్కెట్లలో వచ్చే నష్టాలను పూడ్చుకోడానికి బంగారాన్ని హెడ్జింగ్‌గా ఉపయోగిస్తారు. హెడ్జింగ్ అంటే అర్థం.. 'ఏమో షేర్లలో నష్టం వస్తుందేమో.. సో, కచ్చితంగా లాభం వచ్చే దాంట్లో పెడదాం' అని ఇన్వెస్ట్ చేస్తారు చూశారా దాన్ని హెడ్జింగ్ అంటారు. ఇక్కడ కచ్చితంగా లాభం వచ్చే ఇన్వెస్ట్‌మెంట్ గోల్డే. సో, హెడ్జింగ్ కోసం బంగారాన్ని నమ్ముకోవడం కూడా రేటు పెరగడానికి కారణం.దేశంలో పెళ్లిళ్లు, పండగల సీజన్ వచ్చినప్పుడు కూడా డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. కాని, భయం వల్ల పెరిగిన దాంతో పోల్చితే పెళ్లిళ్లు–పేరంటాలప్పుడు పెరిగే ధర జస్ట్ జుజుబి. ఎందుకంటే.. బంగారం ధరలు మన దగ్గర ముహూర్తాలున్నాయనో, పండగలు వస్తున్నాయనో పెద్దగా పెరగవు. అంతర్జాతీయ అంశాల కారణంగానే పెరగడం, తగ్గడం ఉంటుంది. ఉదాహరణకు డాలర్ బలహీనపడుతుంది అనే వార్త చాలు. ప్రపంచం వణికిపోయి బంగారం కొనేస్తుంది.